E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 128 (కాంప్లిమెంటరీ కాపీ) 15-3 - 2024 పేజీలు : 14

Digital Edition

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కల్ప

సంప్రదించండి.

9948686969



E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ — డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 135 (కాంప్లిమెంటరీ కాపీ) 15-3 - 2024 పేజీలు : 12

Digital Edition

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969




## బొమ్మ డప్పు దరువుకు..మంత్రి సీతక్క జోర్దార్ స్టెప్పులు

హైదరాబాద్ : మహిళా కళాకారులతో కలిసి మంత్రి సీతక్క డ్యాన్స్ చేసి అలరించారు. మహిళా శిశు సంక్షేమ, సీనియర్ సిటిజన్స్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించిన మంత్రి.. వారిని నగదు ప్రోత్సాహకాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారిణి దరువుకు.. దివ్యాంగురాలైన భాగ్య అనే విద్యార్థితో కలిసి మంత్రి డ్యాన్స్ చేశారు. -మిగతా2లో



## మల్కాజిగిరి బరిలో జితేందర్ , నరేంద్ర చౌదరికి ఖమ్మం సీటు?

రేవంత్ రెడ్డి సరికొత్త వ్యూహం..
వేగంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్
నరేంద్ర చౌదరి ఇంటికి రేవంత్

హైదరాబాద్ :లోక్ సభ ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అత్యంత వేగంగా పావులు కదుపుతున్నది.. దీనిలో భాగంగా బిజెపి చెందిన కీలక నేత, మాజీ ఎంపి జితేందర్ రెడ్డి, తెలుగు టివి ఛానల్ నరేంద్రచౌదరిను బరిలోకి దింపాలను భావిస్తున్నది. -మిగతా2లో



### టిఎస్ఆర్టీసీలో పార్శిల్స్ పికప్
## ఆపై హోం డెలివరి:సజ్జనార్

హైదరాబాద్ : ప్రత్యామ్నాయ ఆదాయం పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో లాజిస్టిక్స్ విభాగ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరిస్తున్నామని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. వినియోగదారులకు వేగవంతమైన సేవలందించేందుకు త్వరలోనే పార్శిళ్లను ఇంటి వద్దనే పికప్, డెలివరీ చేస్తామని ఆయన చెప్పారు. హైదరాబాద్?లోని దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ మోడల్ కౌంటర్‌ను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ప్రారంభించారు. కొత్త కౌంటర్?లో ఒక పార్శిల్?ను బుకింగ్ చేసి రశీదును వినియోగదారుడికి ఆయన అందజేశారు. అనంతరం లాజిస్టిక్స్ విభాగ కొత్త లోగో, బ్రోచర్?ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆవిష్కరించారు. పార్శిళ్ల హోం పికప్, డెలివరీ కోసం వినియోగించే కొత్త వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. -మిగతా2లో



### బీఆర్ఎస్ హయాంలో పది రెట్ల అప్పుల భారం
## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

– రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌తో బీడు భూములు సస్యశ్యామలం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడరూరల్:
గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పుల భారాన్ని 10రెట్లు పెంచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో రూ.47.54 కోట్లతో ఏర్పాటు చేయనున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, రూ.5.30 కోట్లతో ఉత్తమ్ పద్మావతి శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరణ కార్యక్రమాలకు మంత్రులు బుధవారం శంకుస్థాపన చేశారు. -మిగతా2లో



## పిఠాపురం బరిలో జనసేనాని స్వయంగా ప్రకటించిన పవన్ కల్యాణ్

మంగళగిరి : జనసేన అధినేత పవన్ కల్యాన్ తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయన్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా నేడు ప్రకటించారు.. మంగళగిరి పార్టీ కార్యాలయంలో నేడు జరిగిన జనసేన 11వ అవిర్భావ సభలో ఆయన మాట్లాడుతూ, లోక్ సభకు పోటీ చేసే ఆలోచన లేదని తేల్చి చెప్పారు.. గతంలో భీమవరం, గాజువాకలో పోటీ చేసిన తాను ఈసారి పీఠాపురం బరిలో దిగుతున్నట్లు చెప్పారు.. -మిగతా2లో

## టెట్ నిర్వహణకు పచ్చ జెండా.. త్వరలోనే నోటిఫికేషన్..



ఉపాధ్యాయ నియామకాల భర్తీ ప్రక్రియకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డీఎస్సీకి ముందే ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ( %ఎుూజు% ) నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్?కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే టెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. కాగా ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అయి దరఖాస్తు స్వీకరణ జరుగుతున్నాయి. మరింత మంది డీఎస్సీ పరీక్ష రాయాలనే ఉద్దేశ్యంతో టెట్ నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. -మిగతా2లో

### రాజకీయాల నుంచి వైదొలుగుతా..
## బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన నిర్ణయం



హైదరాబాద్: మాజీ మంత్రి, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కీలక ప్రకటన చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని తెలిపారు. “బెంగళూరులో జరిగిన ఓ ప్రయివేటు కార్యక్రమంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్‌ను కలిశా. అందులో ఎలాంటి రాజకీయం లేదు. నేను బీఆర్ఎస్ లోనే కొనసాగుతా. ఈ ఐదేళ్లు ప్రజా సేవ చేసి, రాజకీయాల నుంచి వైదొలుగుతా -మిగతా2లో



## తెలంగాణలో బీజేపీ దూకుడు...

బీజేపీ తన లోక్ సభ సీట్లను గతంలో కంటే రెండింతలు పెంచుకునే అవకాశం కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ ఆరు సీట్లకు పరిమితం -మిగతా2లో

# పాపన్నపేట మండలంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

పాపన్నపేట, ప్రజా గొంతుక న్యూస్:



రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక పోలీసు దళాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు పాపన్నపేట ఎస్సై నరేష్ వెల్లడించారు. ఇందులో భాగంగా పాపన్నపేట, యూసుఫ్పేట ,కొత్తపల్లి, కొడపాక గ్రామాలలో సిఐఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ గణేష్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు, ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఏలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా ఓటు వేయడానికి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో 45 మంది సిఐఎస్ఎఫ్ సిబ్బందితోపాటు పాపన్నపేట ఏఎస్ఐ సంఘన్న తదితరులు పాల్గొన్నారని ఎస్ఐ నరేష్ వివరించారు.

# ప్రశాంతంగాముగిసిన ఇంటర్ పరీక్షలు



పాపన్నపేట, ప్రజా గొంతుక న్యూస్:

మండల కేంద్రమైన పాపన్నపేట లో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం తో ప్రశాంతంగా ముగిశాయి పాపన్నపేట జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 114 మందికి గాను 107 మంది హాజరు కాగా ఏడుగురు పరీక్షకు గైరజర్ అయ్యారు, ఇక ద్వితీయ సంవత్సరంలో 156 మందికి గాను మొత్తనికి మొత్తం హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెంట్ జూలకంటి శ్రీనివాస్ వెల్లడించారు.

# ఘనంగా భేటి దినోత్సవం
# భేటి బచావో భేటి పడావో



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

జిల్లా మహిళా శిశు సంక్షేమ వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో భేటి బచావో భేటి పడావో కార్యక్రమం రామన్న పేట ఏసిడిపివో ఆధ్వర్యంలో భేటి జన్మోత్సవం సందర్భాన్ని ఉద్దేసించి మహిళా సాధికారత కేంద్రం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు పిల్లలకు చీరలు ప్రాకులతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం రామన్నపేట ప్రాజెక్ట్ చౌటుప్పల్ సెక్టార్ అంగన్వాడీ 4,6,7,8,10 సెంటర్లో జరిగింది. పోషన్ పక్వాడాలో బాగంగా గర్భిణీలకు బాలింతలకు ఏ ఎం సి చెక్ అప్స్ గురుంచి వ్యాధినిరోధక టీకాల గురుంచి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురుంచి సూపర్వైజర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏసిడిపివో సమీరా మీర్జాన్ చౌటుప్పల్ సూపర్వైజర్ శోభారాణి మహిళా సాధికారత కేంద్రం నుండి జనరల్ స్పెషలిస్ట్ భార్గవి స్పెషలిస్ట్ పైనాన్స్ లిటరసీ మనీషా మరియు అంగన్వాడి టీచర్స్ గర్భిణీ బాలింతలు పాల్గొనడం జరిగింది.

# సరంపేటలో ఘనంగా
# పోషణ ప్రక్వాడా కార్యక్రమం



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం సరంపేట గ్రామ అంగన్వాడీ కేంద్రం లో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్ వైజర్ పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు, బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేశారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయి కావున చిరుధాన్యాలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మ,పంచాయతీ కార్యదర్శి రాకేష్, అంగన్వాడీ టీచర్లు కళమ్మ, రంగమ్మ, ఏన్ఎం జ్యోతి,ఆశ యాదమ్మ మరియు తల్లులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలి

**డోర్ టు డోర్ యాక్టివిటీలో కల్వకుర్తి అసెంబ్లీ ముందు ఉండాలి**
**కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుల సమావేశంలో దిశానిర్దేశం చేసిన యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంఛార్జిలు మెరుగు రమేష్ రెడ్డి,భాస్కర్ గౌడ్**

ప్రజా గొంతుక :కల్వకుర్తి

కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో వెల్దండ దగ్గర తాలూకా మండలాల మరియు పట్టణాల అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ పార్లమెంటు యూత్ కాంగ్రెస్ ఇన్చార్జీలు మెరుగు రమేష్ రెడ్డి, భాస్కర్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ యాక్టివిటీ గురించి మెరుగు రమేష్ రెడ్డి మాట్లాడుతూ డోర్ టు డోర్ యాక్టివిటీలో పార్లమెంట్ లోనే కల్వకుర్తి అసెంబ్లీ ముందుండాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ ముందుకు సాగాలని, దానికోసం నాయకులందరూ కూడా నిరంతరం శ్రమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పరిచిన 100 రోజుల్లోనే ప్రజలకు నెరవేర్చిన హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలిపారు. కేంద్రంలో మోడీ సర్కారు 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. ఈ సందర్భంగా



యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ యాప్ యొక్క పనితీరును అందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు చంద్రకాంత్ రెడ్డి, తక్కల్లపల్లి శేఖర్ యువజన కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు బీస బాలరాజు, దళపతి గౌడ్,కదారి శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జావిద్, దున్న సురేష్ ,బడ్డీ సైదులు, రుత్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం:

మండలంలోని కుందారం గ్రామంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానంద్ గురువారం ఎండి పోయిన పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులు ఎండిపోయాయని,పంటలకు పెట్టుబడి పెట్టి,అప్పులు చేసి పంటల మీద ఆశపడి, చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్నలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం అందించి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వ్యవసాయ అధికారులను క్షేత్రస్థాయిలో పంపి పంటలు అంచనా వేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నవాబుపేట రిజర్వాయర్ ను నీళ్లతో నింపి చుట్టుపక్క గ్రామాల్లో చెరువులు కుంటలు నింపాలని ఆయన డిమాండ్ చేశారు. పంట ఎండిపోయిన రైతులు చుట్టుపక్క రైతులు ఓ యాకన్న, ఎం నాగరాజు ,ఓ యాదగిరి, ఓ సాయి కుమార్ ,ఓ నరసింహ ,రామ్ నాయక్ శే,ఖర్ నాయక్ ,సురేష్ నాయక్ ,చి చిర్ర యాదయ్య ,ఎల్ లక్ష్మీనారాయణ నరసయ్య, ఎం సతీష్, ఎండీ జహీర్ తదితరులు పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 6,12 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు. దీని వల్ల డ్రైనేజ్ సమస్య తీరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఆలేనాగరాజు, తాడూరిశిరీష పరమేష్,అంతటిబాలరాజు, నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సుర్వినరసింహా గౌడ్,ప్రధాన కార్యదర్శి పందుల రాజేశ్,రావులస్వామి, గోశిక నరసింహా, చంద్రారెడ్డి, బొబ్బిళ్ళ మురళి,గుర్రం పాండురంగ,బాతరాజు యాదయ్య, జాని బాయ్,వార్డ్ ఆఫీసర్ మహేష్, తదితరులు కాలని వాసులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి బస్ స్టాండ్ పునఃప్రారంభం
# మారిశెట్టి పోరాట ఫలితమే!!



ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి బస్ స్టాండ్ పునఃప్రారంభం నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు పోరాట ఫలితమే. నేలకొండపల్లి మండల ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్తితిలను చూసి అనేక పర్యాయాలు ఆర్టీసీ ఎం డి సజ్జనార్ కి, ఖమ్మం డిపో మేనేజర్ కి, మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి అనేక పర్యాయాలు గత ఐదు సంవత్సరాలుగా ఉద్యమం చేసి సాదించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు. అనేక ప్రసార మాధ్యమాల్లో పోరాటం చేయడం వల్ల ఈరోజు బస్ స్టాండ్ పునఃప్రారంభం అవుతుంది. దీనికి అన్ని రకాలుగా సహకరించిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, అధికారులు అందరికి పేరు పేరునా విప్లవ అభినందనలు తెలియజేస్తున్నాము.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి
# ఆధ్వర్యంలో అన్నధన కార్యక్రమం




ప్రజా గొంతుక :కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్ జూలూరి రమేష్ బాబు-శ్రీమతి రాజేశ్వరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా జూలూరు రమేష్ బాబు సహకారంతో లైన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి వారు ఉచితంగా అన్న ప్రసాద సేవ మధ్యాహ్న భోజనాన్ని 300 మందికి పైగా ప్రయాణికులకు బోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు గారు మాట్లాడుతూ కల్వకుర్తి లైన్స్ క్లబ్ ఎంతో ఉత్సాహవంతంగా కార్యక్రమాలను చేస్తూ ముందుకు సాగుతున్నారని ఈరోజు అన్నప్రసాద సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన వాసవి దేవి అమ్మవారు నాకు కల్పించడం ఒక గొప్ప అవకాశం గా భావిస్తున్నానని అన్నారు .లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు కల్మీచర్ల రమేష్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి సహకరిస్తున్నారని ,మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలని కల్వకుర్తి ప్రాంతంలో విస్తృతం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కలిమిచర్ల రమేష్ ప్రధాన కార్యదర్శి చిగుర్లపల్లి శ్రీధర్, సభ్యులు తర్నికల్ శ్రీను,దారమోని గణేష్ ,రవి గౌడ్,గార్లపాటి శ్రీనివాసులు, మార్చిపెద్ది రవికుమార్, జూలూరి ప్రకాష్ , కంది ప్రవీణ్, పొల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్లల ప్రాముఖ్యతభేటిబచావో
# భేటిపడాఓకార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం,భేటిబచావో, భేటిపడావో కార్యక్రమం చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం సెక్టార్ సూపర్వైజర్ సువర్ణ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామంలో పోషణ పక్వాడాలో బాగంగాగర్భిణీలకు,బాలింతలకు, ఏఎన్సి చెకప్ లువేయి రోజుల ప్రాముఖ్యత,పోషకాహారం, మిల్లేట్స్ గురుంచి ఆడపిల్లల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో అంగన్వాడి టీచర్స్ కోయిగూరజంగమ్మ రాచకొండజ్యోతి,ఆడపిల్లల తల్లులు, ఆయమ్మ పాల్గొన్నారు

# చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం

**-సతి సమేతంగా పూజలో.పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులు**

ప్రజా గొంతుక న్యూస్ :

మంచిర్యాల గురువారం.చెన్నూర్ నియోజకవర్గము ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దంపతులు, యువ నాయకులు వంశీ కృష్ణ. ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారాయణ వ్రతం లో పాల్గొన్నారు. ఇకనుండి ఈ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందని కార్యకర్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.





# ప్రపంచ విప్లవోద్యమాలకు మార్గదర్శకుడు లెనిన్

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

ప్రపంచ విప్లవ ఉద్యమాలకు రష్యా విప్లవ నేత లెనిన్ మార్గదర్శకుడని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ లు కొనియాడారు.గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో సిపిఎం మునుగోడు నియోజకవర్గం స్థాయి స్టడీ సర్కిల్ లెనినిజం పునాదులు అనే అంశంపై సిహెచ్ లక్ష్మీనారాయణ బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడి పీడన అసమానతలు లేని శ్రామిక వర్గ రాజ్యాన్ని నిర్మించడంలో లెనిన్ గొప్ప పాత్ర నిర్వహించారని అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సోషలిస్టు రాజ్యాన్ని నిర్మించడం కోసం లెనిన్ నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ బోల్షివిక్ లు అశేష త్యాగాలు చేశారని అన్నారు. మార్క్సిజాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అనువదించడంలో ప్రపంచానికి అనేక అనుభవాలు రష్యా విప్లవం నుండి వచ్చాయని పేర్కొన్నారు.మార్క్సిజాన్ని లెని నిజాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అనువయించి పనిచేస్తున్న ఏకైక కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఅని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసి మతతత్వాన్ని రెచ్చగొట్టి దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టి ప్రజా వ్యతిరేక విధానాల అనుసరిస్తుందని విమర్శించారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి గోరి కట్టకపోతే రాబోయే కాలంలో రాజ్యాంగానికి ప్రజాస్వామ్యనికి పెను ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరువు చాయలు కమ్ముకున్నాయని ఇప్పటికే అనేక



ఎకరాలలో పంట నష్టపోయిందని అలాంటి రైతాంగాన్ని సర్వే చేసి పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శిలు ఏర్పుల యాదయ్య ,మిర్యాల భగత్,మొగుదాల వెంకటేశం,వివిధ మండలాల నాయకులు సాగర్ల మల్లేష్, బాష్పాక మూతిలింగం, జేరిపోతుల ధనంజయ్, యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, కొమ్ము లక్ష్మయ్య, కొట్టం యాదయ్య, చిట్టిమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట సిసి రోడ్ల పనులు పరిశీలించిన: ఎంపీటీసీ వేముల భారతి

ప్రజా గొంతుక మార్చి 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

అశ్వరావుపేట మండలంలో మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మొదటి సెగ్మెంట్ అయినటువంటి దొంతికుంట లో కోటి పది లక్షల రూపాయల గ్రాండ్ తో కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలిదశగా పనులు ప్రారంభమయ్యాయని ప్రతి రోడ్డును ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా నిర్మించడం జరుగుతుందని స్థానిక ఎంపీటీసీ వేముల భారతి అన్నారు.సెగ్మెంట్ పర్యవేక్షణలో భాగంగా గురువారం నాడు పర్యవేక్షించడం జరిగిందని ఆమె తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తికాకుండానే సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని రానున్న రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతో పాటు ప్రజల సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తుందని ఆమె తెలియజేశారు.ఈ సందర్శనలో ఆమెతోపాటు స్థానిక యూత్ సభ్యులు డిపార్ట్మెంట్ సభ్యులు పంపి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు కు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలం ఖాజీ పురం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కొరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క ఆరు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అట్టి సిసి రోడ్డును ఖాజీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దారా బాలరాజు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి ఖాజీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కరీముల్లా మైనార్టీ నాయకులు ఎండీ ఫయాజ్, కమాల్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా రేషన్ షాపు ఎందుకు తీసేసారు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లింగాపురం పాడు గ్రామంలో గత 30, 40 సంవత్సరాలుగా ఉన్నటువంటి రేషన్ షాపును అకస్మాత్తుగా లింగాపురం పంచాయతీకి తరలించడం ఏంటని సేల్స్ మెన్ ప్రశ్నించగా షాపు లైసెన్సు లింగాపురం పంచాయతీ పేరు మీదనే ఉంది అని అయినా నా చేతిలో ఏమీ లేదు పై అదికారులు ఎలా చెప్తే అలా చేస్తాను ఏదైనా ఉంటే అధికారులతో మాట్లాడకోండి అని గ్రామస్తులకు తెలిపాడు. మా లింగాపురం పాడు గ్రామంలో మొత్తం 493 వైట్ రేషన్ కార్డులు 16 కార్డులు 35 కేజీలవి ఉన్నాయి లింగాపురం పంచాయతీలో కేవలం 160,లేదా 180 కార్డులు మాత్రమే ఉన్నాయి అటువంటిది లింగాపురంపాడు లోనే ఎక్కువ కుటుంబాలు ఉన్నాయి అలా కాదని లింగాపురం పంచాయతీకి రేషన్ షాపును తరలించడం వెనుక ఏదో పెద్ద రాజకీయమే జరుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎట్టి పరిస్థితుల్లో మా గ్రామంలోనే రేషన్ షాపును కొనసాగించాలని లేనియెడల ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు వెళ్లి గ్రామస్తులం అందరం కలిసి ధర్నా కూడా చేయడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

# వైశ్య కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా సి ఎం రేవంత్ రెడ్డి కి ఫ్లవర్ బొకే ఇచ్చిన జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు



ప్రజాగొంతుక/జమ్మికుంట/హుజురాబాద్

వైశ్య కార్పొరేషన్ ప్రకటించడంతో ఆర్యవైశ్యులు అన్ని విధాలుగా ఎదగాలని పేద మధ్యతరగతి ఆర్య వైశ్యులు సమాజంలో ఎదిగి గౌరవప్రదంగా నిలవాలనే ఆశయంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వైశ్య కార్పొరేషన్ ప్రకటించడం జరిగింది వారికి శాలువాతో సన్మానం చేసి ఫ్లవర్ బొకే ఇచ్చిన వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపెల్లి శరత్ కుమార్ మరియు వాసవి క్లబ్ కమిటీ సభ్యులు తాడిశెట్టి వెంకటేశ్వర్లు. ఆర్యవైశ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటానని వారు గొప్ప క్రమశిక్షణ కలిగిన వారని ముఖ్యమంత్రి వారితో కొనియాడారు రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన వైశ్య సభ్యులు.



# కేసముద్రం యస్.ఐ. ని సన్మానించిన పీస్ కమిటీ సభ్యులు



ప్రజా గొంతుక/ కేసముద్రం/ మార్చి /14

కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఉదయం 10 గంటలకు యస్.ఐ. వంశీధర్ ఆద్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేసముద్రం మండల పరిధిలోని అన్ని మతాల ప్రతినిధులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా యస్.ఐ. వంశీధర్ మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు మతసామరస్యంతో ఉండాలని సమాజ హితం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలియజేసారు. ఎవరికైనా ఏ ఆపద వచ్చినా మేము మీ కోసం ఉన్నామని అభయమిచ్చారు. అనంతరం యస్.ఐ. అందరికీ తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా అక్కడికి వచ్చిన మత పెద్దలు యస్.ఐ.వంశీధర్ ని శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి, యం.డి.పి.ఎల్.ఎఫ్ మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఎలుక ప్రభుజీవన్, కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు, ముస్లీం మత పెద్దలు మహ్మద్ అలీ, మరియు వోలం శ్రీను,పొదిల్ల నరసింహ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధిర టీ జి పి ఏ నూతన కమిటీ ఎన్నిక ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

టీ జీ పి ఏ తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు జనరల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ కమిటీలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్మించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మధిర మండలం నందు నూతన మండల కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ మండల అధ్యక్షునిగా గ్యార వెంకటేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శిగా దర్శి కిరణ్ మండల కోశాధికారిగా కనకపుడి సుధాకర్ వైస్ ప్రెసిడెంట్ గా ఖమ్మంపాటి రవికుమార్ కనకపుడి సునీల్ జాయింట్ సెక్రటరీగా చౌటపల్లి రవీంద్ర కుమార్ , కనగపుడి రాము ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోట లోకేష్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టిబాబు. మరియు జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల రాజా, జిల్లా కమిటీ సభ్యులు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవ సదనం నందు అన్న వితరణ





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణ వాస్తవ్యులు కీర్తిశేషులు బట్టు బాలస్వామి మూడో నెల మాసికం సందర్భంగా బాలస్వామి కుటుంబ సభ్యులు మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు.

బట్టు బాలస్వామి మీ పవిత్ర ఆత్మకు విశ్రాంతి కలగాలని మానసిక దివ్యాంగుల పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.బట్టు బాలస్వామి కుటుంబ సభ్యులందరికి మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనముమానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.



పార్టీలోకి కండువాగప్పి ఆహ్వాని చిన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

దేవరకద్ర నియోజకవర్గం : కౌకుంట్ల మండలం దాసర్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ యాదవ సంఘము ఆధ్వర్యంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు దాసు యాదవ్, చెన్నప్ప యాదవ్, చిన్నయ్య యాదవ్, రాముల్ యాదవ్, మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన 70 మంది యాదవ సోదరులు...దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన జియంఆర్, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు.



## హనుమాన్ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్లు,పెన్నులు స్టేషనరీ పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి హనుమాన్ పౌండేషన్ ఆధ్వర్యంలో పౌండేషన్ చైర్మన్ కొండూరు ధర్మేందర్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు,స్టేషనరీఅందజేశారు.ధర్మేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలను సొంతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్,

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన కొద్ది కాలంలోనే వైశ్యకార్పరేషన్ ఏర్పాటు కు ఆమోదం తెలిపింది.ఇటీవల నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ఆమోదం తెలుపడంతో సుల్తానాబాద్ మండల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, మండల, యువజన ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో కొమురవెల్లి రామ్మూర్తి, కొమురవెల్లి భాస్కర్, పల్ల శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న, కాసం రామన్న,అనుగం వెంకటరాజం, అల్లంకి లింగమూర్తి, పల్లా కిషన్, పల్లా సుధాకర్,అల్లంకి ఆనందం , అల్లంకి సత్యనారాయణ, అల్లంకి అరుణ్,అల్లంకి హరీష్ కుమార్,కాసం సత్యనారాయణ,మాదూరి ప్రసాద్ ,నగునూరి రాజేంద్ర ప్రసాద్, సిరిపురం రమేష్,అయితు రమేష్,రామిడి రవీందర్,శివనాత్రి ప్రసాద్, సముద్రాల విష్ణు,ఎలుగూరి సురేష్, పల్లా సురేష్,బొడ్ల శ్రీనివాస్, అల్లంకి అశోక్,పల్లా భగవాన్,కొమురవెల్లి హరిష్ , మినుపాల ప్రకాష్ రావు, గాజుల రాజమల్లు , బిరుదు కృష్ణ.అంతటి అన్నయ్య గౌడ్,దన్నమనేని దామోదర రావు, చిలుక సతీష్,సాయిరి మహేందర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర తాహాసిల్దార్ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తాహాసిల్దార్ కార్యాలయం నందు తాహాసిల్దార్ వెంకటేశ్వర్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మధిర మున్సిపల్ కమిషనర్ ఎండి షఫీ ఉల్లా , మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, ఎంపీపీ మెండెం లలిత, వార్డ్ కౌన్సిలర్లు ఎర్రగుంట లక్ష్మి, మునుగోటి వెంకటేశ్వరరావు చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

%ళి5:44్రావీ, 3/14/2024ర్రాతీఖయిఖ +శీత్‌బన్ఖిఅవషం: ??????

ళి6:42్రావీ, 3/14/2024ర్రాతీఖయిఖ +శీత్‌బన్ఖిఅవషం%: జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానంబిబిబి. ప్రజా గొంతుక గద్వాల టౌన్......... జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.రాధిక టీచర్ జన్మదిన సందర్భంగా ఎస్. రవి టీచర్ అన్నదానం చేశారు. ఇట్యాల బద్రీనాథ్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు వరలక్ష్మి వెంకటస్వామి లు అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాలు నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి



దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరపున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం

ప్రజా గొంతుక గద్వాల టౌన్.........

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.రాధిక టీచర్ జన్మదిన సందర్భంగా ఎస్. రవి టీచర్ అన్నదానం చేశారు. ఇట్యాల బద్రీనాథ్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు వరలక్ష్మి వెంకటస్వామి లు అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాలు నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరపున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.



# చిన్ననాటి స్నేహితురాలి కూతురి వివాహానికి ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన శ్రీలత-రవి

దంపతుల కూతురు నమిత వివాహ కార్యక్రమం పాల్గొన్న వారి చిన్ననాటి మిత్రులు. సుల్తానాబాద్ లో 1990-91 ఏడవ తరగతి బ్యాచ్

లింగేశ్వర పాఠశాల చదివిన

పూర్వ విద్యార్థులు రూ.35వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ, ఇన్ని సంవత్సరాలైనా చిన్ననాటి మిత్రులను జ్ఞాపకం ఉంచుకొని వారి కుమార్తె వివాహానికి ఆహ్వానం పంపినందుకు, ఈ వివాహ వేడుకలు చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని మా అందరి గుర్తుగా వెళ్ళు కుమార్తెకు చిరుకానుక అందించామని అన్నారు .ఈ కార్యక్రమంలో కె.వి రాజిరెడ్డి. వెనిశెట్టి సదాశివ్. గోపి శర్మ ,కూకట్ల నాగరాజు. కొమురవెల్లి మారుతి. అరుంధతి. వరలక్ష్మి. స్వరూప. స్వప్నలత చిన్ననాటి స్నేహితురాలి కూతురి వివాహానికి ఆర్థిక చేయూత



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన శ్రీలత-రవి

దంపతుల కూతురు నమిత వివాహ కార్యక్రమం పాల్గొన్న వారి చిన్ననాటి మిత్రులు. సుల్తానాబాద్ లో 1990-91 ఏడవ తరగతి బ్యాచ్

లింగేశ్వర పాఠశాల చదివిన

పూర్వ విద్యార్థులు రూ.35వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ, ఇన్ని సంవత్సరాలైనా చిన్ననాటి మిత్రులను జ్ఞాపకం ఉంచుకొని వారి కుమార్తె వివాహానికి ఆహ్వానం పంపినందుకు, ఈ వివాహ వేడుకలు చిన్ననాటి మిత్రులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని మా అందరి గుర్తుగా వెళ్ళు కుమార్తెకు చిరుకానుక అందించామని అన్నారు .ఈ కార్యక్రమంలో కె.వి రాజిరెడ్డి, వెనిశెట్టి సదాశివ్, గోపి శర్మ ,కూకట్ల నాగరాజు,కొమురవెల్లి మారుతి, అరుంధతి,వరలక్ష్మి, స్వరూప,అంజన్ కుమార్,సతీష్ రావు,కుమార్ స్వామి ,హేమలత, శారద, శైలజ,స్వప్నలత బాల్య మిత్రులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మునిసి వెంకటేశ్వర్లుు-**

ప్రజా గొంతుక గద్వాల టౌన్............

జిల్లా ప్రజలు మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మునిసి వెంకటేశ్వర్లు అన్నారు.

గురువారం జిల్లా ఐ డి ఓ సి లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలలు కళాశాలల వద్ద మాదకద్రవ్యాలను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. ఇందుకు గాను ప్రతి పాఠశాల కళాశాలల్లో నలుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా యువతను మత్తు పదార్థాలకు దూరం చేయడానికి వైద్య, విద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండటానికి విస్తృతంగా కృషి చేయాలని సూచించారు.

మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగి ఉండే మందులను విక్రయించకుండా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదక దవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన చికిత్సలు చేయించాలన్నారు. క్రాప్ బుకింగ్ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పంట పొలాలలో గంజాయి సాగు చేస్తున్నట్లయితే అట్టి సమాచారాన్ని వెంటనే ఎక్సైజ్ పోలీస్ శాఖల అధికారులకు తెలియపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను



సూచించారు.

జిల్లాను గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ రఫీ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటలక్ష్మి, వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, మెడికల్ ఆఫీసర్ డా. హేమలత, కలెక్టర్ కార్యాలయ తహసీల్దార్ నరేష్, సిడిపిఓ కమలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్లు అందజేసిన ఎన్ఆర్ఐ మయూర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి జెడ్పీఎచ్ఎస్ పాఠశాలలో ఎన్ఆర్ఐ బండారు మయూర్ రెడ్డి ( యుఎస్ఏ) ఐదు కంప్యూటర్లు సుమారు 2 లక్షల విలువ కలిగిన విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల జిఎచ్ఎం డి భార్గవికి అందజేశారు. మయూర్ రెడ్డి ప్రతినిధులు డిఎల్ రెడ్డి మరియు మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే బీద విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన పెంపొందించుటకు మేమే అనుభవం కలిగిన కంప్యూటర్ నైపుణ్యం కలిగిన వారిచే శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు పాఠశాలలో కంప్యూటర్లను బహూకరించినందులకు మయూర్ రెడ్డి కి మరియు వారి బృందానికి పాఠశాల జిఎచ్ఎం భార్గవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోటే సత్తయ్య,బి రాములు,యల్ నర్సింగ్ రావు,వెంకటేశ్వరరావు,రవి కుమార్,రాజేంద్రప్రసాద్,రమాదేవి,శ్వేత,మంగమ్మ,శ్రీనివాస్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

పాపన్నపేట్ ప్రజా గొంతుక:

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు పాపన్నపేట మండల కేంద్రంలోని సీతా నగర్ గ్రామంలో డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ కిషన్ మాట్లాడుతూ బ్యాంకులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని లేదంటే అపరాధ రుసుం మరియు వడ్డీ పెరిగి అవకాశం ఉందని వారు తెలిపారు డిసిసి బ్యాంక్ లో స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలు బంగారం పై రుణాలు తక్కువ వడ్డీతో ఇస్తున్నామని తెలిపారు మహిళలకు డ్వాక్రా తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామన్నారు ఫిక్స్ డిపాజిట్ లపై అన్ని బ్యాంకుల కంటే అధికంగా వడ్డీ చెల్లించడం జరుగుతుందని తెలిపారు బ్యాంకులో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి కొత్త రుణాలను తీసుకోవాలని తెలియజేశారు డిసిసి బ్యాంకులో లాకర్ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు నియోగించుకోవాలని కోరారు ప్రతి ఒక్కరూ తమ పైసలను డిసిసి బ్యాంకులో పొదుపు చేసుకోవాలని వాటికి వడ్డీ ఇస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి బ్యాంక్ సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్ సింగ్ బ్యాంక్ మేనేజర్ కిషన్ శ్రీకాంత్ గ్రామ మాజీ సర్పంచ్ ఆశయ్య గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రోజ్ బర్డ్స్ పాఠశాలలోని విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరికొందరు ప్రముఖ వ్యక్తులుగా ఎండి షాకీర్ సిఎం గాను,ఎం రాకేష్ విద్యాశాఖ మంత్రి గాను,డి దీక్షిత్ ఎంఎల్ఏ గాను,కే తన్వి కలెక్టర్ గాను ,జాయింట్ కలెక్టర్ అర్ సౌమ్య,డి లోహిత్ డిఈవో,బి ప్రీతి డిపిటి డిఈవో,ఐశ్వర్య ఎంఈవో,ఎం ఇందు ప్రిన్సిపల్ గాను,తమతమ బాధ్యతలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బేగం జాని మరియు ఉపాధ్యాయినిఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఆసంపల్లికి అడ్వకేట్ ల మద్దతు !

ప్రముఖ వ్యాపారవేత్త , మైత్రి రిసార్ట్స్ అధినేత ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలి

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

గోదావరిఖని కి చెందిన పలువురు న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. పెద్దపెల్లి లోక్ సభ నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆసంపల్లి శ్రీనివాస్ గురువారం నాడు పలువురు న్యాయవాదులను కలుసుకొని తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు . ఇందుకు సానుకూలంగా స్పందించిన పలువురు న్యాయవాదులు ఆసంపల్లి శ్రీనివాస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్థానికుడు ఆసంపల్లి శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని , ఆయన గెలుపు కోసం న్యాయవాదుల అందరం కృషి చేస్తామని తెలిపారు. గోదావరిఖనిలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాది ఆసంపల్లి రవి నేతృత్వంలో పలువురు న్యాయవాదులను ఆసంపల్లి శ్రీనివాస్ కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు , కేంద్ర కమిటీ సభ్యులు శ్రీమతి శైలజ, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గోశిక ప్రకాష్, మహిళా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షురాలు శ్రీమతి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి శ్రీలత, మాదిగ లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి పెరుక మనోహర్ ,నేతకాని లాయర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎండి ఉమర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరుగురాల సంతోష్ ,మార్కాపూర్ తిలక్,



పల్లవి , రజిత ,శోభ ,ప్రవల్లిక , భాగ్య ,రమ్య , శ్రీకాంత్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు . తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన న్యాయవాదులకు పెద్ద పెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఆశిస్తున్న ఆసంపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## జానపాటి సోమయ్య జ్ఞాపకార్థంగా పదవ తరగతి పిల్లలకు పెన్నులు ప్యాడ్లు పెన్సిల్లు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్ /

నాగార్జున సాగర్ నియోజక వర్గం/చల్మరెడ్డిగుడెం

కీర్తిశేషులు జానపాటి సోమయ్య జ్ఞాపకార్థం వారికుమారుడు కోడలు జానపాటి భాస్కర్ -లావణ్య,మరియు

చేగొండి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో

చలమారెడ్డి గూడెం గ్రామం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఈరోజు పదవ తరగతి పిల్లలకు విద్యార్థి విద్యార్థులకు ,ఫ్యాడు, పెన్నులు,పెన్సిల్, స్కేల్, ఏరేజర్, తదితర సామాగ్రి పంపిణీ చేసి పదవ తరగతి ఉత్తీర్ణతలై స్కూలుకు మంచి పేరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్కూలు హెడ్మాస్టర్ వెంకన్న ,అమృతయ్య, రామకృష్ణ ,నిర్మల సునీత ,శ్యామల ,గ్రామ పెద్దలు, గురజాల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పైడి మడుగు పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు పంపిణీ




ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు మరియు కృష్ణా రావు అభిమాని మ్యాకల జగన్ పదవ తరగతి విద్యార్థులకు గురువారం రోజున ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం జగన్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పైడి మడుగు గ్రామాన్ని మండల స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించాలని అన్నారు.విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో వుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఆనందం,మ్యాకల శ్రీనివాస్,దుంపల రమేష్,చెన్న రమేష్, మద్రిపెళ్ళి జనార్ధన్, దొమ్మటి తిరుపతి,బదుగు లక్ష్మన్ పాల్గొన్నారు.

## గృహ జ్యోతి అమలుకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలో భాగంగా గృహజ్యోతి ఉచిత విద్యుత్ ప్రతి కుటుంబానికి 200 ల యూనిట్ల ఉచిత కరెంటు ఇచ్చినందుకు గ్రామ ప్రజలు ,కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు, కృష్ణారావు కి పైడిమడుగు గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మద్రిపల్లి జనార్దన్, ఉపాధ్యక్షులు దుంపల అశోక్, మాజీ ఎంపిటిసి అసిరెడ్డి రాజేశం, గాజర్ల కిష్టా గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల రాకేష్, తిరుపతి గౌడ్ ,నరేందర్ గౌడ్, సత్యం రెడ్డి, కాశిరెడ్డి, అతిక్ ,అక్బర్, మోహన్ రెడ్డి, తిరుమల్ , రాకేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెటిక కులం కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చ్ 14

రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఐటి,పరిశ్రమలు %ఽ% శాసన సభ వ్యవవహారల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు..

మొన్న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో 16 కార్పొరేషన్ లలో అందులో ఒక్కటైన పెటిక కులము కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం.ఈ పెటిక కులము కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వెనకబడిన పెటిక కులము ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని చదువుకున్న పెటిక కుల యువతకు ఉపాధికి కొరకు లోన్ లు రావడం వలన వారికీ ఉపాధి లభిస్తుందని ఏది ఏమైనా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడన్ని పెటిక సంఘమ్ నాయకునిగా మరియు పెటిక కులస్తుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాముతమిశెట్టి కవిత రమేశ్ తాజా మాజీ సర్పంచ్ మైదుపల్లి

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**-పురపాలక ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజక వర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, 6వ వార్డులో రాజపురం రత్నయ్య మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిగి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అంత్యక్రియలకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన పరిగి పురపాలక ఫ్లోర్ లీడర్ ఆరవ వార్డు కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు యూసఫ్ పశువుద్దీన్ జంగయ్య బిఆర్ఎస్ నాయకుడు గౌస్ ఉద్దీన్ సదత్ అలీ అమాల్ రాజ్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# హామీ ఇవ్వకపోయినా కాంగ్రెస్ అంకితభావం

**-ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ చిత్తశుద్ధి**
**-హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ పులిపాటి ప్రసాద్**

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ఏనాడూ చెప్పకపోయినా ఆర్యవైశ్యుల పట్ల ఆ పార్టీ చిత్తశుద్ధిని ప్రదర్శించిందని ఆర్యవైశ్య సంఘ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నిక మేనిఫెస్టోలో కూడా ఆ పార్టీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదన తేలేదని అయినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ప్రకటించడం గొప్ప పరిణామమని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం 2014 ఎన్నికల నాటి నుంచి తాము ప్రభుత్వంతో పోరాడుతున్నామని చెప్పారు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ రెండోసారి అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ కార్పొరేషన్ ఏర్పాటును విస్మరించిందని పేర్కొన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటును మేనిఫెస్టోలో చేర్చనప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రివర్గంలో ఆమోదించి ఆర్యవైశ్యుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ కార్యదీక్షకు నిదర్శనమని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న తమ స్వప్నాన్ని కళ్ళ ముందుకు తెచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి కి ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని డాక్టర్ పులిపాటి ప్రసాద్ ప్రకటించారు.అలాగే అందని ద్రాక్షలాగే మిగులుతుందని భావించిన తమ కలని సాకారం చేయడంలో కృషి చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. తదుపరి స్వీట్స్ ను పంచిపెట్టారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు వనమా విశ్వేశ్వరరావు సిద్దంశెట్టి శ్రీకాంత్ వెల్లంపల్లి సుబ్బారావు మృత్యుంజయ గుప్తా కొదుమూరు భద్రయ్య బూరెల పుల్లారావు నూకల వాసు తదితరులు ఉన్నారు.



## నర్సాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ఎలిగేడు ఎంపీపీ స్రవంతి మోహన్ రావు.



ప్రజా గొంతుక న్యూస్/ ఎలిగేడుఎలిగేడు మండలం

నర్సాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సెంటర్ పరిధిలో గల గ్రామాల ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా ఈ ఆరోగ్య కేంద్రం ఉంటుందని, స్థానిక వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలనీ తెలిపారు.నూతన పక్క భవనం సిద్ధం అయ్యేవరకు సేవలు ఇక్కడి నుండి కొనసాగాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజానర్సు,స్థానిక ఎంపీటీసీ కొత్తిరెడ్డి ప్రేమలత కమలాకర్ రెడ్డి,ఎంపీడీఓ భాస్కర్ రావు, ఎంపీవో అనిల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ క్రిస్టియనా, గ్రామ స్పెషల్ ఆఫీసర ఆర్డబ్ల్యూఎస్, ఏఈ యశస్వి మాజీ సర్పంచ్ స్వప్న కుమార్,సెక్రటరీ ఏఎన్ఎం, ఆశాలు, వైద్య సిబ్బంది, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగుల సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలి

**ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ నంగార బేరి లంబాడి**
**హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్**
**రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

గిరిజన సంఘ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఐఏఎస్ కి మేమురణ అందజేస్తున్న ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగులకు తక్షణమే సమస్యను పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిందే డిఎస్సి లో స్థానిక ఏజెన్సీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ 100% అమలు చేయాలి భారత రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్డ్ వన్ బై 59 డాష్ వన్ బై 70 చట్టాలను అమలు చేయాలి పిసా 1996వ చట్టం అమలు చేయాలి 2011 రూల్స్ అమలు చేయాలి 29 ప్రభుత్వ శాఖలలో 100% రిజర్వేషన్ అమలు చేయాలి ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజర్ కమిటీ టిఎస్ సిసి తీర్మానం చేసి 100% రిజర్వేషన్ అమలు చేసేలా కృషి చేయాలని ఆ తర్వాత ప్రభుత్వం ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టాలని గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వం తక్షణమే గిరిజన రిక్రూమెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ రాష్ట్ర కార్యదర్శి పాట్ల గోవింద్ నాయక్ అరుణ్ నాయక్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## గిరిజన నిరుద్యోగుల సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలి



**ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ నంగార బేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్**
**రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

గిరిజన సంఘ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఐఏఎస్ కి మేమురణ అందజేస్తున్న ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన నిరుద్యోగులకు తక్షణమే సమస్యను పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిందే డిఎస్సి లో స్థానిక ఏజెన్సీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ 100% అమలు చేయాలి భారత రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్డ్ వన్ బై 59 డాష్ వన్ బై 70 చట్టాలను అమలు చేయాలి పిసా 1996వ చట్టం అమలు చేయాలి 2011 రూల్స్ అమలు చేయాలి 29 ప్రభుత్వ శాఖలలో 100% రిజర్వేషన్ అమలు చేయాలి ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజర్ కమిటీ టిఎస్ సిసి తీర్మానం చేసి 100% రిజర్వేషన్ అమలు చేసేలా కృషి చేయాలని ఆ తర్వాత ప్రభుత్వం ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టాలని గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వం తక్షణమే గిరిజన రిక్రూమెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ రాష్ట్ర కార్యదర్శి పాట్ల గోవింద్ నాయక్ అరుణ్ నాయక్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మంథని కాటారం రహదారి పరిశీలించిన మంత్రి

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మార్చ్ 14

మంథని - కాటారం ప్రధాన రహదారిపై ఆరెంద గ్రామ మూలమలుపు పెద్దగా వెడల్పు చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ ను ఆదేశించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మల్హర్ రావు మండల పర్యటన అనంతరం మంథని పట్టణానికి తిరిగి వస్తున్న సమయంలో అరెంద మూలమలుపు వద్ద రహదారి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఆదివారం పేట నుండి అడవి సోమనపల్లి వరకు 45 కోట్ల నిధులతో చేపట్టిన రహదారి పనులను ఆయన పరిశీలించారు.రహదారి నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.త్వరలో వెంకటాపూర్ నుండి దామరకుంట మధ్య ప్రజల సౌకర్యార్థం మధ్యలో వంతెన నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.ఆరెంద మూలమలుపు వద్ద విశాలంగా రహదారిని విస్తరించాలని కాంట్రాక్టర్ కు, ఆర్ అండ్ బి ఈ ఈలకు సూచనలు చేశారు.మధ్యలో ఓ కూడలిని ఏర్పాటు చేయాలని, గ్రీనరీ ని ఏర్పాటు చేసే విధంగా రహదారి మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు.

మూలమలుపు వద్ద ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా దూరం నుండి డివైడర్లను విశాలంగా నిర్మించాలని సూచించారు.



భారీ వాహనాలు ఎలాంటి ఆటంకం లేకుండా వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణోతవ కార్యక్రమం లో బాగంగా బుధవారం 13 వ తారీకు నుండి శుక్రవారం 15 వ తారీకు వరకు దండు మల్కాపురం గ్రామంలోని దేవాలయంలో శ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమములు జరుపబడును.14 వ తారీకున గురువారం రోజున ఉదయం 10 గంటల 25 నిమిషాలకు శ్రీశ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణంనిర్వహించినారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రాత్రి 8 గంటలకు శ్రీ పాండురంగ స్వామి భజనమండలి పోచంపల్లి వారిచే భజన కార్యక్రమం నిర్వహించినారు.15 వ తారీకున శుక్రవారం తెల్లవారు జామున 4 గంటలకు దిష్టికుంభం,శ్రీ స్వామివారి రథోత్సవ (ఊరేగింపు) ఉత్సవములు జరుపబడునని దేవాలయ కమిటీ వారు తెలియజేసారు.స్వామివారి కళ్యాణ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ,భక్తబృందం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నరేంద్రమోదీ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**-బిజెపి కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఈ నెల 16న జిల్లా కేంద్రం నాగర్ కర్నూల్ లో ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభ ఉన్నదని ఆ సభకు లక్షలాది మంది తరలి రానున్నారని అందుకు అమ్రాబాద్ మండలం నుండి వేలాదిమంది రావాలని రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ అన్నారు. గురువారం అమ్రాబాద్ మండల కేంద్రంలో బీజేపీ బహిరంగసభ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా అయన పాల్గొన్నారు. బిజెవైఎం జిల్లా నాయకుడు బొడ్డుపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మూడోసారి కూడా బీజేపీ విజయం సాధిస్తుందని అయన అన్నారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలతో శతాబ్దాల సమస్యలను పరిష్కరించారని అయన అన్నారు. ముఖ్య%శీ%గా పేదవారి సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అయన అన్నారు. ఉచిత రేషన్ బియ్యం , ఉచిత గ్యాస్ కనెక్షన్లు ,మరుగుదొడ్లు , గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ,వీధి దీపాలు , రైతులకు మద్దతు ధర ఎన్నో పథకాలు పేదవారికోసం తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నేత అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, వెల్జాల శ్రీనివాసులు , యుగంధర్ గౌడ్ , రాజు , సత్యం , మండల కార్యదర్శి శాంతి కుమార్ , నర్సి%శీ%హ్మ , మహేష్ , అభిరామ్ , అజయ్ , శివ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో అన్నదాన కార్యక్రమం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణంలోనీ 22 వార్డు శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం రోజున ప్రారంభించారు.మాల ధరించిన స్వాములకు 41 రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు టేకుల నరేష్ ,ఆలయ గురుస్వామి మాడవెని సురేష్, బిజెపి ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్,మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్,ఏబీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ మాడవేని సునీల్ కుమార్,బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మాడవేని స్వప్న కార్యకర్త గడ్డం సంధ్య ,కౌన్సిలర్స్ జిందం లక్ష్మీనారాయణ ఆడెపు కమల మధు. గంధం గంగాధర్.ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్ బొమ్మన విజయ్ కుమార్ మర్రిపల్లి రవి గౌడ్ మర్రిపల్లి శంకర్ గౌడ్ మహేష్ పవన్ ,సంద శ్రీపతి సల్ల శ్రీకాంత్ గుర్రాల సాయి కృష్ణ. సల్ల నవీన్ చింతకుంట రమేష్. అంది వంశీ చెట్లపల్లి శ్రీనివాస్ అంజన్న మాలదారులు వార్డు ప్రజలునాయకులు పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితుల సహాయ సేవక్ అవార్డుల ప్రదానం






ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ ప్రియాంక అల, ఐఏఎస్ మాట్లాడుతూ .2022-23 గోదావరి వరదల్లో చిక్కుకున్న బాధితులకు, తమ బాధ్యతగా సేవలందించిన సివిలియన్స్ ను అభినందిస్తూ,వారందరికీ మెమెంటోలను అందించి,శాలువాలతో సత్కరించడం జరిగింది.ఇదే స్పూర్తితో ప్రతీ ఒక్కరూ సేవలందించడం లో ముందుండాలని,ఒకరికొకరు సహాయపడడం అనేది ఓ మహాత్కార్యం అని తెలిపారు.ఈ సంధర్భంగా అవార్డులు పొందిన సేవకులకు,రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు,మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ లకు శుభాకాంక్షలు తెలిపారు.

## పుస్తెల బంధం కాదు, పుస్తకాలతో బంధం ముఖ్యం, బాల్య వివాహాలు బాలల ఎదుగుదలకు అవరోధాలు




బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ శ్రీమతి కె వసుధ.



ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మార్చి 14: గురువారం రోజున జిల్లా కేంద్రంలోని సఖి సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వ ర్యంలో బాల్య వివాహాల నిషేధం - 2006, అక్రమ దత్తత నిషేధ చట్టాలపై జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె .ఓంకార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో ముందుగా విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన

బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ కె.వసుధ మాట్లా డుతూ బాల్య వివా హాలు ముఖ్యంగా బాలికల అభి వృద్ధికి విఘాతంగా మారు తున్నాయని అన్నారు. పుస్తెల బంధం కాకుండా పుస్తకాలతో బంధం ఉన్నప్పుడే బాలికల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని అన్నారు. బాల్య వివాహానికి గురైన బాలికలు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా మరియు సామాజికంగా ఎదుగుదల విషయంలో ఎన్నో ఇబ్బందులు పడుతుండటం బాధాకరం అన్నారు. సమాజం నాగరికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నా... ఇప్పటికీ మారుమూల గ్రామాల్లో ఇంకా బాల్యవివాహాలు జరుగుతుండటం బాధాకరం అని అన్నారు. అదేవిధంగా

బాల్యవివాహాలు జరిగితే సహించేది లేదని, అందుకు కారకులైన తల్లిదండ్రులు, పెళ్ళికొడుకు, సహకరించిన వారందరి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాబోవు కాలంలో పెళ్లిళ్లకు ముహూర్తాలు ఉండటం వల్ల బాల్య వివాహాలు జరుగే అవకాశం ఉందని, వాటిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని, ఈ సమయంలో బాల్యవివహాలు నిర్మూలన %ఌ% బాలల హక్కుల పరిరక్షణ కొరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో జిల్లాలోని %×జణా% క్షేత్రస్థాయి సిబ్బంది అయిన సూపర్వైజర్లు మరియు ఎంపిక చేయబడిన అంగన్వాడీ టీచర్లకి బాల్య వివాహాల నిషేధ చట్టం - 2006, అక్రమ దత్తత వల్ల కలిగే దుష్ప్ర భావాలు, చట్టబద్ధమైన దత్తత వలన కలిగే ప్రయోజ నాలు, దత్తత నిబంధ నలు-2022 పైన ఇట్టి అవ గాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయ మని అన్నారు.

అనంతరం తాడ్వాయి సిడిపిఓ జి.మల్లీశ్వరి మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఈ సమస్యల పరిష్కారానికి గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను మరింతగా బలోపేతం చేయాలని తద్వారా ఈ సమస్యలపై గ్రామ స్థాయి లో పూర్తి అవగాహన కలిగి ప్రాథమిక స్థాయిలోనే సమస్యలను గుర్తించి, త్వరిత గతిన పరిష్కారం లభించే అవకాశం కలుగు తుందని అన్నారు. నేడు గ్రామాల్లో అక్రమ దత్తత కేసులు కూడా పెరుగుతుండటం ఆలో చించాల్సిన విషయం అన్నారు. చట్టబద్ధం కాని అక్రమ దత్త తను తీసుకోవడం మూలంగా ఆ దత్తత ఇవ్వ బడిన పిల్లలు చట్టపరంగా తమకు రావాల్సిన హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి సి పి యు, ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణవేణి, లీగల్ ఆఫీసర్ సంజీవ, సుమన్, రాజు, నరేష్, సదయ్య మరియు డి సి పి యు సిబ్బంది, శిరీష, స్రవంతి, సి హెచ్ ఎల్ కోఆర్డినేటర్ నరేష్ మరియు సి.హెచ్.ఎల్ సిబ్బంది, బాల సదనం చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, సౌజన్య, పోషణ్ అభియాన్ బిసి లు వెంకటరాజు, ఇమ్మా న్యుయేల్, శ్రావణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భగనుల్లో ప్రమాదాలను గుర్తించే అత్యాధునిక సాంకేతికత

**ప్రజా గొంతుక న్యూస్/ మార్చి 14/** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్, భూగర్భ గనులను నూరు శాతం ప్రమాదరహిత గనులుగా రూపొందించడం కోసం సింగరేణి యాజమాన్యం అంతర్జాతీయస్థాయిలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను పరిశీలిస్తోందని, మేలైన సాంకేతికతను వినియోగించడానికి సింగరేణి సిద్ధంగా ఉందని సంస్థ చైర్మెన్ అండ్ ఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. భూగర్భ గనులలో పైకప్పుకూలి జరిగే ప్రమాదాలను నివారించడం కోసం ఆస్ట్రేలియా దేశానికి చెందిన నోమ్ అనే సంస్థ కొత్తగా రూపొందించిన ఆధునిక పరికరాల పనితీరును గురువారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్ లో పరిశీలించిన తరువాత పై ఆయన ఉన్నత స్థాయి అధికారులతో చర్చించారు .

భూగర్భగనులలో రక్షణ చర్యలు ఎన్నో తీసుకున్నప్పటికీ అకస్మాత్తుగా పైకప్పు కూలి కార్మికులు మృతిచెందిన సంఘటనలు గతంలో అనేకం జరిగాయి. కాగా ఆస్ట్రేలియాకి చెందిన ప్రముఖ పరిశోధన సంస్థ నోమ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పై కప్పు ప్రమాదాలు జరగకముందే ముందస్తు హెచ్చరికలు జారీ చేసే ఒక యంత్ర విభాగాన్ని రూపొందించారు. దీనివలన పైకప్పు ప్రమాదం జరగకముందే గనిలోని కార్మికులను అధికారులు హెచ్చరిస్తూ ఫ్లాష్ లైటింగ్ ద్వారా కానీ సైరన్ ద్వారా గాని ఇది అప్రమత్తం చేస్తుంది.

దీనివలన ప్రమాదాన్ని నివారించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకొని, ప్రాణ నష్టం జరగకుండా చూసే అవకాశం ఏర్పడుతుంది. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సింగరేణి సంస్థలో కూడా వినియోగించాలని కోరుతూ ఆస్ట్రేలియాకి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నాథన్ ఓవెన్, జనరల్ మేనేజర్ కేసన్ ఫిన్ లెన్ సంస్థ చైర్మెన్ మరియు ఎండి ఎన్ బలరాం, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డి ) ఎస్డిఎం సుభానికి డెమో స్టేషన్ ద్వారా వివరించారు.



దీనిపై డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి వెంకటేశ్వర్ రెడ్డి వివరిస్తూ ప్రమాదాల నివారణకు ఇప్పటికే సింగరేణి సంస్థ అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుందని, భూగర్భంలో పైకప్పు కిందికి జారడం పైన ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే ఈ కొత్త సాంకేతికత వల్ల ప్రమాదాలను నూరు శాతం అరికట్టే అవకాశం ఉందన్నారు. జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డి ) ఎస్. డి.ఎం సుభాని మాట్లాడుతూఆస్ట్రేలియా బృందం వారు ఇచ్చిన డెమోనిస్ట్రేషన్ ను పరిశీలించామని, దీనిపై ఉన్నత స్థాయిలో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

## డీకే అరుణమ్మను సత్కరించిన భాజపా నాయకులు



పజా గొంతుక గద్వాల టౌన్................ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో భాజాపా అభ్యర్థిగా డీకే అరుణమ్మ పేరును అధిష్టానం ఖరారు చేసిన సందర్భంగా మహబూబ్ నగర్ లోని వారి నివాసంలో బిజెపి నాయకులు కలసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి జె పి గద్వాల పట్టణ అధ్యక్షులు బండల వెంకట్రాములు ,జిల్లా మీడియా ఇంచార్జి తెలుగు కేశవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు గాంజ సాయి కుమార్, జిల్లా ఐటిసెల్ కో-కన్వీనర్ సంఘాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గురువారం అన్నదానానికి 40 వేల రూపాయలు విరాళం



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం నాడు బాబా వారికి ఉదయం అభిషేకం అర్చనలు జరిపారు. స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. అనంతరం అమెరికాలో ఉంటున్న దేవ గుప్పాపు వెంకట ఫణిందర్ వారి తండ్రి సీతారామకృష్ణ జయంతి పురస్కరించుకొని

వారి సోదరుడు ద్వారా 40 వేల రూపాయలు విరాళంను ఆలయ కోశాధికారి కుంచాల రమేష్ కు అందించారు. వీరితోపాటు ఆలయ సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు ఉన్నారు.విరాళం అందించిన దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. గురువారం అన్నదానములో వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు. మరియు సరోజిని వృద్ధ ఆశ్రమము నకు వంద మందికి భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ కంటే ముందే టెట్ పరీక్షను నిర్వహించాలి



బీఈడీ,డీఈడీ అభ్యర్థుల సంఘం సభ్యురాలు శ్వేతా

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బీఈడీ,డీఈడీ అభ్యర్థుల సంఘం సభ్యురాలు శ్వేతా పత్రిక ప్రకటన చేస్తూ ఈ విధంగా మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ-2024 పరీక్షల కంటే ముందే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్ష నిర్వహించాలని బీఈడీ,డీఈడీ అభ్యర్థుల సంఘం సభ్యురాలు శ్వేతా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా బీఈడీ,డీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులకు డిఎస్సీలో న్యాయం జరుగాలి అంటే ప్రభుత్వం వెంటనే టెట్ పరీక్ష నిర్వహించాలి అన్నారు. ఇంతకు ముందు రాసినప్పటికీ అర్హత సాధించని వారు తాజాగా బీఈడీ, డీఈడీ పూర్తి చేసుకున్న దాదాపు 50 వేల మంది అభ్యర్థులకు టెట్ పరీక్ష రాయడానికి ఆవశ్యకత ఎంతో ఉందని తెలిపారు.కేవలం టెట్ అర్హత లేని కారణంగా టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని తెలిపారు.కావున ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే టెట్ నిర్వహించి తర్వాత డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తే విద్యార్థులకు మరో అవకాశం కల్పించినట్లు ఉంటుందని ప్రభుత్వాన్ని కోరారు.

## స్థానికులకు 100 రూపాయల క్యూ లైన్ లో ఉచితంగా దర్శన భాగ్యం



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాచల క్షేత్రము నందు శ్రీస్వామి వారి ప్రధాన ఆలయమునకు శ్రీస్వామి వారి దర్శనమునకు విచ్చేయు సందర్భంలో స్థానిక భక్తులకు ప్రాధాన్యత ఇచ్చు దృష్ట్యా ది.18.03.24 నుండి ప్రతి మంగళవారం, బుధవారం మరియు గురువారం ఉత్సవములు, ప్రముఖులు విచ్చేసిన రోజులు %డ% విశేష దినములు మినహా మిగతా రోజులలో సాయంత్రం గం.4:00ల నుండి గం.5:00ల వరకు స్థానికతను ధృవపరచు గుర్తింపు కార్డు ఆధార్ కార్డ్ ఓటర్ కార్డ్ పాన్ కార్డ్ డ్రైవింగ్ లైసెన్సు జిరాక్స్ ప్రతిని చూపి రూ

100/-లు ప్రత్యేక దర్శనం క్యూలైన్ల ద్వారా ఉచితముగా దర్శనము చేసుకొనుటకు అనుమతించబడును. ఈ సదావకాశము భద్రాద్రి దివ్యక్షేత్రవాసులకు మాత్రమే. మిగిలిన దినముల నందు దర్శనములు యధావిధిగా కొనసాగబడును.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం



కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి

ప్రజా గొంతుక మార్చి 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి.గురువారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలో పత్రిక ప్రకటన చేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయానికి మిగులు రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్ప రాష్ట్రంగా కేసీఆర్ ప్రభుత్వానిది అని అన్నారు.కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు

మూట కట్టుకున్నారని గత ప్రభుత్వం మీద ధ్వజమెత్తారు.మాయమాటలతో కేసీఆర్ కుటుంబం పబ్బం వచ్చారని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు తోనే గుణపాఠం చెప్పాలని,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుదని పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అని.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి అన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



మనోహరాబాద్ 14మార్చ్ (ప్రజా గొంతుక)

విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైనదని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట స్వామి అన్నారు.పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ వీడ్కోలు సమావేశంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు,నాటికలు విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులు 9వ తరగతిలో ఉన్న విద్యార్థులకు దిశ,నిర్దేశం చేస్తూ వీడ్కోలుగా పలికే సందర్భం జీవితంలో మర్చిపోలేనిదని వారన్నారు.9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ జీవితంలో అత్యంత కీలకమైన మలుపు 10వ తరగతితోనే ప్రారంభం అవుతుందని అన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే 10వ తరగతి కీలకమని అన్నారు.10వ తరగతి తర్వాత ఆ విద్యార్థికి ఉన్నటువంటి ఆకాంక్షను బట్టి ఉన్నత విద్యకు మార్గం ఏర్పడుతుందన్నారు.ఆ మార్గాన్ని ఎంచుకోవాల్సి భాద్యత ప్రతి విద్యార్థిపై ఉంటుందన్నారు.విద్యార్థిని విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని,తల్లిదండ్రులకు,పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెక్టోరియల్ అధికారుల విధులు సమర్ధవంతంగా ఉండాలి






## -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ(మార్చి 14):

రానున్న పార్లమెంట్ ఎన్నికల లో సెక్టోరియల్ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం కలెక్టరేట్

లోని సమావేశ మందిరంలో రాబోవు పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సెక్టోరియల్ అధికారులకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పోలీసు,రెవెన్యూ, ఎక్సైజ్,ఎన్నికల విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఎన్నికల నిర్వహణను పకడ్బందీ చేపట్టాలని కలెక్టర్ సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. రూట్ మ్యాప్ లను ఏర్పాటు చేసుకోవాలని,విధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.సెక్టో రల్ అధికారుల పరిధిలో ఉన్న

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని,ఎన్నికల నిబంధనల మేరకు వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.వల్నరబుల్,క్రిటికల్ (సమస్యాత్మకమైన ప్రాంతాలు)లను ముందుగా గుర్తించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణను అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.సోషల్ మీడియాలలో అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద,ఈవీఎంల తరలింపులలో ఆర్మ్ డ్ ఫోర్స్ తదితర పోలీసు విభాగాల సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు.ప్రతీ ఒక్క ఉద్యోగి మోడల్ ఆఫ్ కండక్ట్ కిందకు వస్తారని అందుకు అనుగుణంగా ఎన్నికల సంఘం సూచనలు,ఆదేశాల మేరకు అందరూ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నోటిఫికేషన్ వెలువడినప్పడి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ప్రతి పనిలోనూ సెక్టోరియల్ అధికారుల పాత్ర ప్రధానమైనదిగా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్,రోహిత్ సింగ్,డిసిపి సీతారాం,జనగామ,స్టేషన్ ఘన్ పూర్ ఆర్డీఓలు కొమురయ్య,వెంకన్న,జిల్లా సెక్టోరల్ అధికారులు,ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్లకు జిపిఎస్ పెట్టాలి.....

ఇసుక ట్రాక్టర్లకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని తద్వారా ఇసుక అక్రమ రవాణాను అరికట్టవచ్చునని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం చెన్నూరు రిజర్వాయర్ కు కావలసిన ఇసుక మంజూరీకై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొని సంబంధిత అధికారులతో పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు జిపిఎస్ వినియోగించాలన్నారు.దేవరుప్పల మండలం రంభోజి గూడెం వద్ద చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణ పనులకు ఇసుక కేటాయింపులకు గాను చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు.ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు చేపట్టాలన్నారు.అవసరమైతే పెనాల్టీలు విధించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ , ఏడి మైన్స్ జగన్మోహన్ రెడ్డి గ్రౌండ్ వాటర్ అధికారి శ్రీనివాసరావు ఇరిగేషన్ ఈఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.....

ధరణి క్రింద స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం పై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులతో సమావేశం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనగామ డివిజన్లో 3173, ఘన్పూర్ డివిజన్లో 1184 మొత్తంగా 4357 దరఖాస్తులు ఉండగా జనగామలో 2384 ఘనపూర్ లో 1059 దరఖాస్తులు పరిశీలించడం జరిగిందని వివరించారు.మిగిలిన 914 దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ అధికారులు ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నివేదికలు అందజేయాలన్నారు.సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ స్వయంగా పరిశీలన చేయాలని కోర్టు కేసులను కూడా పరిగణన లోకి తీసుకోవాలని తాసిల్దార్ ద్వారా అందిన నివేదికను ఆర్డీవోలు పరిశీలించి తుది నివేదిక ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు కొమురయ్య,వెంకన్న ,తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## "వైభవోపేతంగా అభయాంజనేయ స్వామి దేవాలయ చతుర్ధ వార్షికోత్సవము"

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ,మూలబావిలో వెలసిన శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురువారం రోజున చతుర్ధ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు జ్యోతిష్య రత్న,శిరోమణి,మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ వైదిక నేతృత్వంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ,పుణ్యాఃవచనం,నవగ్రహారాధన,నవకలశ స్థాపన,కలశారాధనలు నిర్వహించారు.అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి వారికి నవ కలశాలతో వివిధ ఫల రసాలతో,పంచామృతాలతో,హరిద్రా కుంకుమ సింధూర గంధాదులతో, పలు సుగంధ ద్రవ్యాలతో,ప్రధాన కలశాలతో నేత్రపర్వంగా పూర్ణ కలశ కుంభ అభిషేకం నిర్వహించారు.అనంతరం అర్చకలు స్వామి వారికి విశేష అలంకరణలు జరిపారు.భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర శతనామార్చనలు,మహా భోగము,మహా నీరాజనం,మహా మంత్రపుష్పం,ఆరాధనలు జరిపారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,మహాదాశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమీటి గౌరవ అధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా భక్తుల సహాకారంతో దేవాలయాన్ని అభివృద్ధి జరుపుతున్నట్లుగా తెలిపారు.ఆలయ అర్చకుల కృషిని కొనియాడారు.దేవాలయ అభివృద్ధి కొరకు,శిఖర నిర్మాణం కొరకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు భక్తులు ముందుకు రావలసిందిగా కోరారు.ప్రధానార్చకులు మోహనకృష్ణ మాట్లాడుతూ శివ కేశవుల ఒకే క్షేత్రంలో నిలిపి శైవ వైష్ణవ సాంప్రదాయాలను సమన్వయ పరుస్తూ నిత్యం ఆరాధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యుల సహాకారాన్ని అభినందించారు.నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్నో ప్రతిష్టాత్మకమైన ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించిన ఘనత అర్చకలు,కమిటీ సభ్యులకు దక్కుతుందన్నారు.ఈ పూజా కార్యక్రమాలలో యెలసాని కృష్ణమూర్తి,రాంబాబు,కందాడి మల్లారెడ్డి,జక్కా నర్సిరెడ్డి,ఉపేందర్ రెడ్డి,పాశం శ్రీశైలం,కుర్రెముల రాంప్రసాద్,కల్నెం నాగరాజు, సంజీవ్ రెడ్డి,తూముకుంట్ల ఉమాకర్,రవి,అభిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండలంలోనిరామచంద్రపురం ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులకు చదువు చదివే కాకుండా ఆటపాటలలో కూడా శిక్షణ ఇవ్వాలని తద్వారా శారీరకంగా ఆరోగ్యంగా ఎదుగుతారు అని ప్రధానోపాధ్యాయులు శాంమ్మోహన్ రాజు తెలియజేశారు కీర్తిశేషులు హనుమా రెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడు ఆముదాల హరీష్ రెడ్డి విద్యార్థులకు రూ.4500 బహుమతులు ప్రధానం చేశారు మరియు పూర్వ విద్యార్థులు మన రామచంద్రపురం గ్రూపు తరపున విద్యార్థులకు చికెన్ బిర్యాని పెట్టించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, కొప్పు ప్రభాకర్ గారు ఉపాధ్యాయులు ఐలయ్య, ఉషారాణి,ఆముదాల మల్లారెడ్డి ఆముదాల భూపాల్ రెడ్డి సోమారపు దానయ్య సోమరపు జాను రాములు పైస నాగరాజు, జాన్ మురళి, శ్రీకాంత్.అంజిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు కొన్నే బాలరాజు మధుగారు, రవి , సతీష్ మరియు గ్రామస్తులు అందరూ పాల్గొని ప్రభుత్వ పాఠశాల చాలా సమర్థవంతంగా ఉన్నదని విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు పంపకూడదని తీర్మానం చేశారు విద్యార్థులు అందరు కూడా ఆటపాటలతో నృత్యాలతో అలరించారు.

# సుధాకర్ చిత్రపటానికి పూల మాలలతో ఘన నివాళులు

## అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

దోపిడి విముక్తి కోసం అంతరాలు లేని సమాజం కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున సిపిఎం తమ్మడపల్లి గ్రామ నాయకులు బెల్లంకొండ సుధాకర్ సంస్కరణ సభ మిన్నలాపురం ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది ఈ సభకు ముందు సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాగ్ర విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని అందుకొని బెల్లంకొండ సుధాకర్ తండ్రి రామచంద్రయ్య ఏసీరెడ్డి నర్సింహారెడ్డి తో కలిసి సాయుధ పోరాటంలో పాల్గొన్నాడని వారి స్ఫూర్తితో బెల్లంకొండ సుధాకర్ బచ్చన్నపేట ప్రాంతంలో రైతాంగ ఉద్యమాలలో కూలీల ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అన్నారు. పుట్టినరోజు నుండి నమ్మిన సిద్ధాంతాన్ని ఎర్ర జెండాను చేతబట్టి ప్రజా సమస్యల కోసం పనిచేసిన వ్యక్తి సుధాకర్ అన్నారు. జనగామ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారంలో



సిపిఎం పార్టీ నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల వెంటే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక భూమిక పోషిస్తుంది సిపిఎం పార్టీ అన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే అమరులైన అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేష్ సుంచు విజేందర్ బూడిద గోపి పోట్కనూరి ఉపేందర్, జిల్లా నాయకులు గంగాపురం మహేందర్ బిట్ల గణేష్ మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్ వెంకటవ్వ పర్వతం నర్సింహులు అన్యా బోయిన రాజు కరుణాకరు రాములు

# సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కొమ్మూరి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ నియోజకవర్గంలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్.డి.ఎఫ్) 10 కోట్లు,జనగామ మున్సిపాలిటీకి 25 కోట్లు మరియు చేర్యాల మున్సిపాలిటీకి10 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

# పంట పొలాలకు నీళ్లను అందించాలి

## - మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ,కొంతమంది కాంగ్రెస్ లీడర్లు మాట్లాడినటువంటి మాటల్లో నిజాలు మాట్లాడకుండా వాళ్ల నాయకుడు ఓడిపోయినాడు అనే బాధతో మాట్లాడుతున్నారని ద్వితీయశ్రేణి నాయకులు కూడా మాట్లాడతు అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రోటోకాల్ ప్రకారం ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచినటువంటి పల్లా రాజేశ్వర్ రెడ్డిని ప్రభుత్వం పేరు తోటి ఇబ్బందుల గురిచేస్తూ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా అడ్డుపడుతున్నారని, గత పది సంవత్సరాల లో బిఆర్ఎస్ పార్టీ గవర్నమెంట్ లో ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నిరుఅంధించిన ఘనత బిఆర్ఎస్, ప్రభుత్వంఅదని, రైతును రాజు చేసింది కేసీఆర్ అని ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతుబంధు పథకము ఉచిత కరెంటు అందించకుండా రైతులను ఆగం చేస్తుందని, దీనికి జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి బాధ్యత వహించాలి అనడం విడ్డూరమని రైతుల పంట పొలాలకు నిరుఅంధించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.




# శ్రీ జీడికల్ వీరాచలా సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా ఏలే నర్సింహులు



ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం:

గురువారం స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరా ఆదేశానుసారం శ్రీ జీడికల్ వీరచాలా సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా ఏలే నర్సింహులు ను (మూర్తి)(కళ్లెం ) ధర్మకర్తలుగా 1) కొల్లూరి శివకుమార్(వడ్డిచర్ల )2) మంద శ్రీధర్ రెడ్డి(లింగాలఘణపురం)3) కూకట్ల రాజు(కుందారం )4) మన్నె యాదవరెడ్డి(వనపర్తి )5) గూనిగంటి చంద్రశేఖర్(కొత్తపల్లి )6)మొటికె శ్రీశైలం(నాగారం )7)మారబోయిన ఉప్పలయ్య(నెల్లూట్ల )8) కొండబోయిన సంపత్(జీడికల్ )9) బస్వగాని నరేష్(సిరిపురం )10) కత్తుల శ్రీనివాసరెడ్డి(గుమ్మడివెల్లి )11) కడకంచి లక్ష్మి(లింగాలఘణపురం )12)సావిళ సోమయ్య(చీటూరు )లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్,**

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మార్చి 14: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభు త్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్ప గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వ రమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించా మని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయో గంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు.యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లకు అప్పగించాలని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచు తామని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, పాఠశాలల్లో చేపట్టాల్సిన కనీస సదుపాయాల పనులకు వెంటనే పరిపాలన అనుమ తులు జారీ చేస్తామని , అమ్మ పాఠశాల కమిటీలు, ఇంజ నీరింగ్ అధికారులతో సమ న్వయం చేస్తూ పనులు క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభిస్తామని అన్నారు.

పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ల పునరుద్ధరణ, బాలికలకు అదనపు టాయి లెట్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, విద్యుత్ వంటి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఈ ఓ పానిని,డి యం హెచ్ ఓ అప్పయ్య,సిపిఓ ప్రకాష్, బీసీ వెల్ఫేర్ సిహెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూతపడ్డ గనుల పరిశీలించిన సుదీప్త మహోపాధ్యా కోల్కత్తా కార్పొరేట్ ప్లానింగ్ ఆఫీసర్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా.బెల్లంపల్లి ఏరియా లో మూతపడ్డ గనుల ను గురువారం.డాక్టర్ సుదీప్తా మహోపాద్యాయ్ ప్రొఫెసర్ ఐ ఐ ఈ ఎస్ టీ శిబ్ పూర్ , కోల్ కతా కార్పోరేట్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదట జి యం కార్యాలయం లో పవర్ పాయింట్ ప్రసేంటేషన్ ద్వారా మూత పడ్డ గనులు, మినిస్ట్రీ ఆఫ్ కోల్ నియమాలు, తాత్కాలిక గనుల మూసి వేత ప్రణాళిక ను వివరించారు. అనంతరం మూత పడ్డ యం వి కే.1యం వి కే 5.బోయపల్లి గనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీ.యం డి.రవిప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి ఉమాకాంత్, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ అడిషనల్ మేనేజర్ వెంకటరమణ, సర్వే అధికారి.కార్పోరేట్.నరేష్, డీజీఎం.ఏరియా వర్క్ షాప్ కృష్ణమూర్తి, బి పీ ఏ ఓ సి 2.మేనేజర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ దేవయ్య పటేల్ ను మున్నూరు కాపు చైర్మన్ గా నియమించాలి

ప్రజా గొంతుక మార్చి 14 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గద్దం వెంకటేష్



ములకలపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు మున్నూరు కాపు అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మున్నూరు కాపు మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మున్నూరు కాపు అభివృద్ధి కోసం కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ప్రకటించడంతో మాకు ఎంతో సంతోషం కలిగించిందనీ,గత పది సంవత్సరాలుగా మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం పోరాటం చేసిన కొండా దేవయ్య పటేల్ ను మున్నూరు కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని ఆయన అన్నారు.కొండా దేవయ్య రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపుల కోసం గ్రామ గ్రామాన చైతన్యం తీసుకొని వచ్చారని వారిని కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని ఆయన అన్నారు.మున్నూరు కార్పొరేషన్ ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులైన బట్టి విక్రమార్క,శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దానసరి సీతక్క,తుమ్మల నాగేశ్వరరావు,మంత్రివర్గంలో పనిచేస్తున్న ముఖ్య నాయకులందరికీ మున్నూరు కాపు తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని అన్నారు.మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు అధ్యక్షులు పువ్వాల మంగపతి ప్రధాన కార్యదర్శి పుష్పాల చందర్రావు కోశాధికారి అయిత శేషగిరిరావు ములకలపల్లి గ్రామ అధ్యక్షుడు బుగ్గారపు సత్యనారాయణ గ్రామ కమిటీ కార్యదర్శి మిర్యాల అవినాష్ మండల నాయకులు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ బిల్లు ఎవరు కట్టొద్దు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు పత్రిక ప్రకటన చేస్తూ ఈ విధంగా మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారంగా ప్రజలు ఎవరు కూడా గ్రామాలలో కరెంట్ బిల్లులను కట్టకూడదని సూచించారు. అవసరమైతే బోరు,బావుల బిల్లులు మాత్రమే కట్టుకోవాలని తెలిపారు. 200 యూనిట్ల వరకు వచ్చిన ఇంటి కరెంట్ బిల్లును ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. ప్రజలను బలవంతంగా కరెంటు బిల్లు కట్టమని వేధిస్తే విద్యుత్ అధికారుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేయటంపై హర్షం వ్యక్తం



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

తెలంగాణ ప్రభుత్వం అన్ని కార్పొరేషన్ల తో పాటు మాదిగ కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పొన్నం ప్రభాకర్ కి బట్టి విక్రమార్క కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్పొరేషన్ ద్వారా మాదిగలకు మేలు జరుగుతుందని, మాదిగలకు గుర్తింపు ఐనా వస్తుందని ఆశ బాగా వ్యక్తం చేశారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పల్లా

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



ఎమ్మెల్యే ఎలక్షన్ల టైం లో పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కేసిరెడ్డిపల్లి గ్రామంలో హమాలి సంఘం రిజిస్ట్రేషన్ చేపిస్తా అని మాట ఇచ్చి హమాలి సంఘం కు రిజిస్ట్రేషన్ పత్రాల ను ఎంపిటిసి కర్నాల వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. గ్రామ హమాలి సంఘం అధ్యక్షుడు నీల కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు బి ఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపడం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, అంబాదాస్, ఏకం రెడ్డి ,రిక్కల రాజు భాస్కర్ గౌడ్, గాలి తిరుపతి ,సందీప్ ,సంతోష్ కుమార్, గౌడ్ రమేష్, బాబిరాజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసిన పున్న దినేష్



ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

జరగబోయే పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ కందుకూరు టి.గౌరారం గ్రామంలో హై స్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీ గౌరరం మాజీ సర్పంచ్ దొంతినేని నాగేశ్వర రావు,లట్టుపల్లి శేఖర్ రెడ్డి, కోటేష్,యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు జంగ గిరీష్ యాదవ్,వెంకటయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక/



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ దీమ వ్యక్తం చేసి పత్రిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయానికి మిగులు రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్ప రాష్ట్రంగా మార్చిన చరిత్ర వారిది అన్నారు.కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలుమూట కట్టుకున్నారని గత ప్రభుత్వం మీద ధ్వజమెత్తారు.మాయమాటలతో కేసీఆర్ కుటుంబం పబ్బం గడుపుతున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు తోనే గుణపాఠం చెప్పాలని,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి జరుగుతుదని, పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు...

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

ప్రజా గొంతుక పెద్దపెల్లి :



జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చి 14 వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించడం లో విధులు నిర్వర్తించిన అధికారులందరిని ఆమె అభినందించారు. మొత్తం 24 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రతి పరీక్షా సెంటర్లో పోలీసు బందోబస్తు కల్పించి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించినట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలలో మౌలిక వసతుల కల్పన






- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి
- యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఎస్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులను కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా ఉంటారన్నారు.గ్రామంలో 2, 3 మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని,కమిటీ అధ్యక్షులు,మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని,రెండు సంవత్సరాల పాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని,అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సీఎస్ సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ లు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని,జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్,మేజర్ మరమ్మత్తులు,నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం,బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని తెలిపారు.యూ.డి.ఐ.ఎస్.ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్యకు అప్పగించాలని అన్నారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని,సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని,మిగిలిన పనులు జిల్లా సమాఖ్యకు కేటాయించాల్సి ఉంటుందని, డిఎంఎఫ్టి,ప్రత్యేక అభివృద్ధి నిధులు,నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని అన్నారు.పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని,లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని,అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్,సీపీఓ ఇస్మాయిల్,జిల్లా విద్యాశాఖ అధికారి రాము,డీపీవో రంగాచారి,మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం




ప్రజా గొంతుక పెద్దపెల్లి :

నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులచే తహసిల్దార్ రామగుండము కార్యాలయములో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించబడినది

ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, బి.ఎల్. ఓ ల ఇంటి-ఇంటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణి ఇట్టి అంశాలపై పార్టీ ప్రతినిధులతో చర్చించారు ఇట్టి కార్యక్రమములో రామగుండం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్, డిప్యూటీ తహసిల్దార్లు ఎం. తిరుపతి, ఎన్. విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరారామస్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గా మైదం ప్రభాకర్



ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం:

గురువారం స్టేషన్ ఘణపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరా ఆదేశానుసారం శ్రీ కోదండరామస్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గా మైదం ప్రభాకర్ (నవాబుపేట ) ను ధర్మకర్తలుగా 2. చింతల బిక్షపతి3. పయ్యామల కనకరాజు 4. ఎనగందుల కృష్ణ5. పొలాస్ రామూర్తి 6. అమానగంటి వెంకటయ్య 7. దేవరాయ ఉప్పలయ్య 8. మేకపోతుల నర్సింమహారాజు 9. బేతి యాదగిరి 10. జోగు కేతమ్మ11. పొన్నలా మల్లయ్య 12. బైరు శ్రీనివాస్ 13. ఉప్పనూతల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు

బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయం, అర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ ను సందర్శించిన సీపీ

ప్రజా గొంతుక న్యూస్

మంచిర్యాల జిల్లా గురువారం రామగుండం సిపి శ్రీనివాసులు కమిషనర్ పరిధిలోని అధికారులతో సమావేశమై.మందమర్రి, కాసిపేట, బెల్లంపల్లి వన్ టౌన్, టూటౌన్, బెల్లంపల్లి రూరల్, తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ తో పాటు బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయం, బెల్లంపల్లి అర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ , పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ప్రాజెక్ట్ లు, ముఖ్య మైన ప్రదేశాలు, గ్రామపంచాయతిలు, హమ్లెట్ గ్రామాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మీడియాతో మాట్లాడుతూరాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యలు, క్రైమ్ ఎలా ఉంది మరియు లా అండ్ ఆర్డర్ సమస్యలు ఎం ఉన్నాయి, పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రధాన సమస్యలు, ఎన్ఫోర్స్మెంట్ ఆక్టివిటీ ఎలా ఉంది అని అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా రామగుండం కమిషనర్ పరిధిలోని అందరూ అధికారులకి రాబోయే ఎన్నికల్లో గురించి ఎన్నికల కమిషన్ నియమావళి పాటిస్తూ ఎన్నికల సమయంలో చేయవలసిన పనులు చేయకూడని పనుల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ నాకాబంది, చెక్పోస్టుల ఏర్పాటు, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే వస్తువులను సీజ్ చేయడం, ఎలక్షన్ గైడ్లైన్స్ లను తూచా తప్పకుండా పాటించడం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ప్రాంతంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలను స్టాండర్డ్ ఆపెరేటింగ్ ప్రొసీజర్ ద్వారా ఏ ఏ డాక్యుమెంట్స్ చెక్ చేసి ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో అట్టి భూమికి సంబంధించిన వారు అనేది గుర్తించి న్యాయం చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలను ఫ్రీ ఫైర్ పాజిబుల్ ఎలక్షన్ జరిగేలాపకడ్బందీ నిర్వహించేందుకు తగిన ఏర్పాట్ల, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా మరియు వారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ అనేది చాల ముఖ్యం. పోల్టికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని, రాబోయే ఎన్నికలలో కూడా ఎన్నికలలో ప్రజలు ఎవరు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమ నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు లిక్కర్, మద్యం అక్రమ రవాణాలను నిరోధించేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఇప్పటికే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించినట్లు తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల పై ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లో తాను స్వయంగా పర్యటించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్లాన్ చేశామన్నారు. డ్రోన్ ఆపరేషన్ పెట్రి పాయింట్స్, నది పరివాహక ప్రాంతాల్లో నిరంతరం కొనసాగుతుందని వివరించారు. లోక్ సభ ఎన్నికల బందోబస్తు కోసం త్వరలో కమిషనరేటు కేటాయించిన పారా మిలిటరీ బలగాలు త్వరలో వస్తున్నాయని వెల్లడించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, పీడీఎస్ బియ్యం, గంజాయి రవాణా పై ప్రత్యేక నిఘా పెంచామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు..ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలుద్దీన్, బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్హెచ్ఓ



దేవయ్య, ఆర్ఐ సంపత్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, కాసి పేట్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, టూ టౌన్ ఎస్ఐ రమేష్, తాళ్ల గురజాల ఎస్ఐ నరేష్, ఆర్ఎస్ఐ లు పాల్గొన్నారు.

# పదోవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పాడ్ పెన్ను పెన్సిల్ అందజేసిన...

## – కావటి రాజు యాదవ్

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని పొత్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి కవటి రాజు యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇన్ని రోజులు ఒకే పాఠశాలలో చదువుకొని ఒకే విద్య గురువులు చెప్పినా విద్యను నేర్చుకొని ఎన్నో ఆటలాడుకొని ఎన్నో అనుభవాలు పంచుకొని పదో తరగతి పూర్తి చేసుకుని వెళుతున్న విద్యార్థులను స్మరించుకుంటూ వారు పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను విద్యా గురువులు నేర్పిన బోధనలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు పదవ తరగతి పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా

పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి కాలేజీ వైపుకు పరుగులు తీసేందుకు ప్రయత్నం చేస్తున్న వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తోటి ఉపాధ్యాయులు తెలియజేశారు.

ఈ నేపథ్యంలో ఇదే పాఠశాలలో విద్య గురువులు పదవి విరమణ కాబోతున్న ఉపాధ్యాయులు .సులోచన మరియు ప్రకాష్ రెడ్డి లకు ఘనంగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మరియు కావటి రాజు యాదవ్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు శాలువులతో సన్మానం చేశారు అదేవిధంగా

ఇదే పాఠశాలలో విద్య గురువులుగాపనిచేస్తూ బదిలీపై వెళ్లిన వెంకటస్వామి రహీమును ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కావటి రాజు యాదవ్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పాడ్ పెన్ను పెన్సిల్ అందించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్య అనేది తరగని దొంగిలించని వస్తువుని అది ఎంత చదివినా ఇంకా ఎంతోకొంత మిగిలే ఉంటుందని ప్రపంచంలో దొంగలించలేనిది ఉన్నదంటే అది కేవలం విద్యనని ఆ విద్య



లేకపోతే అంతా శూన్యమైన అని అన్నారు అదేవిధంగా తల్లిదండ్రులు మీకు జన్మనిచ్చే మంచి గుణగణాలను అందిస్తే విద్యా గురువులు మిమ్మల్ని విద్యావంతులను చేసి ప్రపంచానికి పరిచయం చేస్తారని అన్నారు పట్టుదలతో సాధించలేనిది ఏది ఉండదని ప్రతి యువత ప్రతి విద్యార్థిని విద్యార్థులు తెలుసుకొని మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అదేవిధంగా ఉపాధ్యాయులు తమ పిల్లలకంటే తాము చెప్పిన విద్యార్థిని విద్యార్థులు ప్రయోజకులు అయితే ఎంతో సంతోషం వ్యక్తం చేస్తారని తప్పకుండా విద్యతో పాటు క్రీడలు కూడా ప్రతి విద్యార్థిని విద్యార్థికి అవసరమని అన్నారు పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ పట్టుదలతో ముందుకెళ్లి ఆశయ సాధన కోసం కష్టపడి పదికి పది మార్కులు తెచ్చుకొని టాప్ లిస్టులో నిలవాలని అన్నారు

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనసేన పార్టీ వనపర్తి కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు

ప్రజా గొంతుక దినపత్రిక

వనపర్తి జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు వనపర్తి కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి తదనంతరం కేక్ కట్ జరుపుకుని సమావేశం నిర్వహించారు. సమావేశంలో వనపర్తి కో-ఆర్డినేటర్ ముకుంద నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజా అభివృద్ధి శ్రేయస్సు కొరకు పనిచేస్తుందని , అధికారం పదవులకంటే అవినీతి రహిత సమాజం నిర్మించడమే జనసేన ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్నారు. సామాన్యులకు కూడా రాజకీయాలను చేరువ చేయడం, అన్ని వర్గాలకు అధికారం అందించడం పార్టీ సిద్ధాంతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉత్తేజ్ ,ఆర్కే, శ్రీనివాసులు ,హేమవర్ధన్, మద్దిలేటి ,నితిన్ ,మహేష్ ,బన్నీ రమేష్ తదతరులు పాల్గొన్నారు.

# మండల ఇన్చార్జికి ఘన సన్మానం



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలనికి కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జిగా నియమితమైన నూకల బాల్రెడ్డి కి తమ్మడపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించి, శాలువలతో సత్కరించారు .అనంతరం వారు మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండల ఇన్చార్జి నూకల బాల్రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాట ఇస్తే తప్పని పార్టీ అని నిరూపించుకుందని తెలియజేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సందెల రాములు, గంగరబోయిన మహేందర్ ,కర్రె నరేష్ పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు...






రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

– ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు

– జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

# ఘనంగా విలేకరులకు సన్మానం



ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

డిండి మండలం దాసరి నెమలిపూర్ గ్రామంలో ఈనెల 12 నుండి 16 వరకు అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 37 వార్షికోత్సవల సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎప్పటికప్పుడు పత్రికలో ముద్రించిన పత్రికా విలేకరులకు గురువారం దేవాలయ చైర్మన్ దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై మహేష్

పెద్దవంగర మార్చ్ 13(ప్రజా గొంతుక

రాబోయే ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై బి. మహేష్ స్టేషన్ పరిధిలో ని రౌడీ షీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఎన్నికల్లో ఎలాంటి అవంచానియా సంఘటనలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన తో ఉండాలి అన్నారు.అవంచానియా సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట ఏఎస్ఐ కుమారస్వామి మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వెనుకబడ్డ కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడం అభినందనీయం.



– అభివృద్ధిలో వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు పదవుల ప్రాధాన్యత ప్రభుత్వం కల్పించాలి.

ప్రజా గొంతుక న్యూస్ /మార్చి 14 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం ద్వారా కార్పొరేషన్లు ప్రకటించినందుకు బొమ్మెర శ్రీనివాస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధిలో అధికారంలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు ప్రజాపాలన ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ,నామినేట్ పదవులకు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గార్లకు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం పట్టణ సింగరేణి మెయిన్ హాస్పిటల్ ఏరియా గౌతమ్ నగర్ బస్తీ వద్ద నుండి గురువారం షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ( ఎస్ సి హెచ్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఆయన ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. స్వతంత్రం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచిన భారత రాజ్యాంగ పరమైన పదవులు పథకాలు రాష్ట్రంలో సగ భూభాగం వెనకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలు అభివృద్ధిని నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధిలో వెనకబడ్డ, అధికారంలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు అభివృద్ధిలో ప్రాధాన్యత అధికారంలో ప్రాధాన్యత కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైదాన ప్రాంత ఎస్సి కులాలకే ఇప్పటిదాకా పాలకవర్గ ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ చైర్మన్ పదవులు కట్టబెట్టి అందాలమెక్కించినా వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల స్థితిగతులపై ఊసెత్తలేదని బొమ్మెర శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. పాలన సౌలభ్యం కోసం ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు మొదటి ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని ప్రజా పాలన ప్రభుత్వాన్ని కోరారు.

# వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన...



## –ఎస్సై అశోక్ రెడ్డి

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీ స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్ళతోపాటు, శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై , ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు.

# మానవ శ్రమకు విలువను చేకూర్చిన మహానీయుడు కార్ల్ మార్క్స్



– మార్క్సిజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి

–? సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మర్క్సు 141వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ /మార్చి 14 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం ) మానవుని శ్రమకు విలువను చేకూర్చిన మహానీయుడు కార్ల్ మార్క్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, దళితహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. మార్క్ 141వ వర్ధంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో గురువారం మార్క్స్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాళికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు డుచుకోవాలని, తద్వారా కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కె రత్నకుమారి, నాయకులూ కొచ్చెర్ల జోసెఫ్, రాధారపు లింగేశ్, కె సోమయ్య, కరం రమేష్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైనధ్వజస్తంభ ప్రతిష్టాపన ఉత్సవాలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్..........

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణ సమీపంలోని నది అగ్రహారం వద్ద గల శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నాడు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. స్వస్తిశ్రీ శోభాకృత నామ సంవత్సరం ఫాల్గుణ ఈనెల 14న గురువారం నాడు ఉదయం పుణ్యా వచనం, మాతృక పూజనం త్యాగశాల ప్రవేశం, గౌరసర్స వీకనం, దేవత ఆహ్వానం, అగ్ని ప్రతిష్టాపన. సాయంత్రం 4 గంటలకు సాయం పూజ శాంతి హెూమం, జలాధివాసము, స్వస్తి, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 15న శుక్రవారం ఉదయం ఆవాహిత దేవత హెూమం ధాన్యాదివాసం. సాయంత్రం 4 గంటలకు మహాస్నపనం, శయ్యాదివాసం, స్వస్తి, మహా మంగళహారతి ఉంటుంది. ఈనెల 16న శనివారం ఉదయం 5 గంటలకు శాంతి హెూమం గర్త పూజ, ఉదయం 6-15 గంటలకు అమృత సిద్ధి యోగం లో యంత్ర, ధ్వజ, గరుడ, నాగ ,బలిపీఠ, ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ,బలిహరణం ,నేత్ర నీలనం, 11-30 గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ పూజాది కార్యక్రమాలు ఆలయ పూజారి ప్రసన్న చారి ఆధ్వర్యంలో ఇతర పూజారులతో కలిసి నిర్వహించడం జరుగు తుంది. ఈ మహెూత్సవములకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, శనివారం మధ్యాహ్నం 1 గంటలకు తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాదము స్వీకరించి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందగలరని భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు , ఎం. శ్రీకాంత్ , పూజారి కేశవ్ ,సతీష్ కుమార్ ,పత్తి శ్రీహరి తదితరులు కోరారు. కాగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ మొదటి రోజు పూజాది కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో దేవాలయానికి వచ్చి స్వామివారి ఉత్సవ కార్యక్రమాలలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గద్వాల పట్టణ ప్రజలతోపాటు పరిసర గ్రామాల్లోని ప్రజలు ఈ పూజాది కార్యక్రమాలకు హాజరయ్యారు. మొదటిరోజు ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.

## ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన...

**- జిల్లా విద్యాధికారి మాధవి**



ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి మాధవి...సమయ పాలనా పాటించని ఉపాధ్యాయుల పై ఆగ్రహం ఒక రోజు జీతం కోత.

జిల్లా విద్యాధికారి మాధవి

ఈ సందర్భంగా ఓదెల మండలం లోని పలు పాఠశాల లో ఆకస్మిక తనిఖీ.

సి.పి.ఎస్ పోత్కపల్లి. జడ్పీహెచ్ఎస్ పోత్కపల్లి,

జడ్.పి.హెచ్.ఎస్. ఓదెల

.ఎంపీపీస్ ఎస్సీ కాలనీ ఓదెల

ఎంపీపీస్ ఓదెల తారకరామ కాలనీ.ఎంపిప్స్ గోపరపల్లి

.ఎంపీపీస్ కొలనూరు

పాఠశాల లను ఆకస్మికంగా తనకి చేయడంతో కొందరు ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రాకపోవడంతో డిఇఓ మాధవి ఆగ్రహం వ్యక్తం చేసినారు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదివే విధానాన్ని మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా సమయ పాలనా పాటించని ఉపాధ్యాయులకు అటెండెన్స్ రిజిస్టర్ లో అబ్సెంట్ మార్క్ చేసినారు,ఒక రోజు జీతం నిలిపివేయాలని ఎం ఈ ఓ.ఆరేపల్లి రాజయ్యకు ఆదేశాలు ఇచ్చారు.

# నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు...

**- ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ**

ప్రజా గొంతుక ఓదెల :

గురువారం ఓదెల మండలంలోని పొత్కపల్లి మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ

షాప్ లో ఉన్న మద్యం నిలువలను మరియు రిజిస్టర్ ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మద్యం షాపులలో ఎలాంటి కల్తీ మద్యం అమ్మిన బెల్ట్ షాపులకు ఇచ్చిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలాల్లో అక్రమంగా నడిపిస్తున్న బెల్ట్ షాపులు మరియు గుడుంబా, అక్రమ బెల్లం రవాణా

మద్యం నియమ నిబంధనలలో భాగంగా ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు.ఈ . ఎవరైనా అనాధికారికంగా బెల్లం, గుడుంబా, రవాణా చేసిన బెల్ట్ షాపులు నడిపిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.మద్యం షాపుల నిర్వాహకులు షాపులను ఉదయం 10 నుండి రాత్రి 10 గంటల వరకు షాపులు నడుప వలనని,ఆర్ బి1,ఆర్ బి2 రిజిస్టర్లు సరుకుకు సంబంధించినవి ఎప్పటికప్పుడు వ్రాసి ఉంచవలనని ఆయన తెలిపారు.గుడుంబా స్థావరాలు,బెల్ట్ షాపులపై విస్తృతదాడులు చేయడం జరుగుతుందన్నారు. పూర్తిగా గ్రామాల్లో గుడుంబా నిర్మూలన చేయడం జరిగిందని, ఎక్కడైనా గుడుంబా తయారి,అమ్మకం లేదా సరఫరా జరిగినచో తమకు సమాచారం అందించాలని ఆయన




కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట రమణకానిస్టేబుల్ మహేందర్,బీర్బల్ పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన..



**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని నాంసానిపల్లి నుండి లక్ష్మీపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణారావుకు గ్రామస్తులు గ్రామ అధ్యక్షులు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా మూడు కోట్ల డిఎంఎఫ్టి నిధులతో నా ముసాని పల్లె నుండి లక్ష్మీపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రతి గ్రామానికి లింకు తారు రోడ్డు నిర్మాణాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా రైతుల ఎలాంటి అవస్థలు లేకుండా అన్ని గ్రామాలకు లింకు రోడ్లు నిర్మాణం చేపడతామని ప్రతి గ్రామాన్ని కలుపుకొని రహదారులు నిర్మిస్తామని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అన్ని అమలు పరుస్తామని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రభుత్వం ఏర్పడి 90 రోజులు అవుతున్న ఆరు సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నిర్విఘ్నంగా అమలుపరుస్తున్నామని మహిళలకు అభయాసం గానీ ఫ్రీ బస్సు గానీ 500 కు గ్యాస్ గాని ఇందిరమ్మ ఇల్లు గృహజ్యోతి 200 యూనిట్లు కరెంటు ఫ్రీ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు అదేవిధంగా ఎవరైతే ఫ్రీ కరెంటు జీరో బిల్లు రావడం లేదు వారు సంబంధిత ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి తమ మీటరుకు ఉన్న యుఎస్ నెంబర్ను ఎంటర్ చేయించుకోవాలని అన్నారు దానికోసం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అదేవిధంగా ప్రతి రైతు కండ్లల్లో ఆనందం చూడడం మే మా లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్సారెస్పీ కెనాల్ మీద ఆధారపడి చాలామంది పంటలు సాగు చేయడం జరిగిందని రైతులు పంటలు ఎండిపోకుండా చూసే బాధ్యత మాదని తప్పకుండా వాటికోసం అహెూరాత్రులు కష్టపడి అధికారులతో మాట్లాడి మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి నీళ్లు తీసుకురావడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకూడదని అన్నారు టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అధో గతి పాలు చేశారని అదే పార్టీ వాళ్లు ఇప్పుడు మళ్లీ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారి మాటలు ఎట్టి పరిస్థితిలో నమ్మకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఎంపీపీ కూనారపు రేణుకాదేవి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్లు చింతం కుమారస్వామి ఎంపీటీసీలు గోపు లావణ్య నారాయణరెడ్డి మాజీ సర్పంచులు సామ శంకర్ ఈరవేనా శంకర్ నాయకులు బైరి రవి గుండేటి ఐలయ్య యాదవ్ పదాల రాజు రెడ్డి రజనీకాంత్ చీకట్ల మొండయ్య గోపగోని సారయ్య గౌడ్ కలవ శ్రీరాంపూర్ మండల పార్టీ అధ్యక్షులు గాజువేన సదయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఉండి మునీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి ఎంపీటీసీ రావి సదానంద మాజీ సర్పంచులు అరెల్లి రమేష్ మంద వెంకన్న మాదాద్ సతీష్ కొండల రాజేశం కాసేపు కొమరయ్య తోపాటు కాల్వ శ్రీరాంపూర్ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.